www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 సోమవారం

# వెలుతురు

రంగారెడ్డి। 15, జనవరి 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 237, పేజీలు: 12, వెల: రూ.5/-




నేడు సంక్రాంతి సందర్భంగా పత్రాకా కార్యాలయానికి సెలవు.
కావున రేపు (మంగళవారం) సంచిక వెలువడదు.
పునర్దర్శనం బుధవారం..

– ఎడిటర్

# మణిపూర్ గాయాలు మాన్పుతాం...

### మణిపూర్ నుంచి భారత్ జోడో న్యాయ్ యాత్రకు రాహుల్ శ్రీకారం..

### బస్సు, కాలినడకన 6,700 కి.మీ. ప్రయాణం

### మార్చి 20న ముంబయిలో యాత్ర ముగింపు



**తౌబాల్,(వెలుతురు):** మణిపూర్ ప్రజానీకానికి కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ శాంతి సామరస్య సందే శం వెలువరించారు. మీ బాధలను పంచుకుంటామని, తోడుగా ఉంటామని మణిపూర్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఆదివారం ఆయన మణిపూర్‌లోని తౌబాల్ నుంచి తమ సారధ్యపు భా రత్ జోడో న్యాయ్ యాత్ర ప్రారంభించారు. తెగల నడుమ ఘర్షణలతో రగిలిపోతున్న మణిపూర్ పరిస్థితి పట్ల ఈ నేత ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి శాంతి సామరస్యం తిరిగి వచ్చేలా చూస్తామని ఈ సందర్భంగా ఆయన వాగ్దా నం చేశారు. తౌబాల్‌లో న్యాయ్ మైదాన్ పేరిట వెలిసిన గ్రౌండ్‌లో ఆరంభం నేపథ్యంలో ఏర్పాటు అయిన బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపిలకు అసలు మణిపూర్ భారత్‌లో అంతర్భాగం అనే విషయం గుర్తుందా? దీనిని మరిచిపోయ్యారా? అని రాహుల్ విరుచుకుపడ్డారు.

ఘర్షణలతో ఇక్కడ లక్షలాది మంది కష్టనష్టాలు అనుభవిస్తున్నారు. ఎంత జరిగినా ఇక్కడి శోకతప్త ప్రజలను ఓదార్చేందుకు, వారి కన్నీరు తుడిచివేసేందుకు కనీసం ఇక్కడ రాలేదు. మీ చేతిలో చేయ్యేసేందుకు, మిమ్నల్ని అక్కున చేర్చుకుని సేదదీర్చేందుకు రాలేదు. మీ బాధ వారి బాధ కాదా? మిమ్మల్ని ఈ దేశంలోని అంతర్భాగం అనుకోవడం లేదా? అని ప్రశ్నించారు. మణిపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న కడగండ్ల గు రించి తమకు తెలుసునని, వారు ఇళ్లూ వాకిళ్లు వదిలిపెట్టి , ప్రాణరక్షణకు పరుగులు తీసే పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. ఇది జాతికి సంబంధించిన పెనుగాయం. ప్రధాని మోడీ కానీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి కానీ దీని గురించి ఆలోచించే కనీస బాధ్యత లేదా? అని నిలదీశారు.

ఇక్కడి గాయపడ్డ మనసులను, వారి విషాదాన్ని తాము పంచుకొంటామని హామీ ఇచ్చారు. తిరిగి ఈ ప్రాంతంలో శాంతి సామరస్యం నెలకొనేలా చూస్తామని, ఈ యాత్ర ఇక్కడి నుంచి ఆరంభిస్తున్న దశలో ఇది తాను ఇస్తున్న మాట అని తెలిపారు. ప్రధాని మోడీకి సముద్ర తీరాల వెంబడి తిరిగే తీరిక ఓపిక ఉంది. సముద్రాలలో స్నానం చేసే సరదా ఉంది. అయితే మండుతోన్న మణిపూర్‌ను సందర్శించే సమయం లేదని రాహుల్ విమర్శించారు. అంతకు ముందు రాహుల్ స్థానిక ఖోంగ్జామ్ యుద్ధ స్మారక స్తూపం వద్దకు చేరుకుని అమరులకు నివాళులు అర్పించారు. 1891లో జరిగిన ఆంగ్లో మణిపూర్ వార్‌లో బలి అయిన వారిని రాహుల్ స్మరించు కున్నారు. రాజధాని ఇంఫాల్‌కు తొలుత విమానంలో వచ్చారు. విమానాశ్రయంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు.

**బిజెపి పెదవులపై రామ నామం, వెంట కత్తికటార్లు**

రాహుల్ గాంధీ ఆయన బృందం తలపెట్టిన యాత్ర ఆరంభసూచ కంగా వీరు ప్రయాణించే బస్సును కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పచ్చజెండా చూపి ప్రయాణానికి సంకేతం వెలువరించారు. ప్రధా ని మోడీ ఈశాన్య రాష్ట్రాలలో కేవలం ఓట్లు అడిగేందుకు వస్తుం టారని, రామ్ రామ్ అంటూ ఓట్లు అడుగుతారు కానీ ఇక్కడి ప్రజలకు చేసేదేమీ లేదని విమర్శించారు. బిజెపి రామనామం జపిస్తుంది. అయితే విద్వేషపు కత్తిని పెట్టుకుని సంచరిస్తుందని ఖర్గే తెలిపారు. కాంగ్రెస్ ఎప్పుడూ సామాజిక న్యాయానికి, లౌకికతకు కట్టుబడి ఉంటుంది. సమానతను పాటిస్తుంది. ఇందులో అంతర్భాగంగానే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చేపట్టినట్లు వివరించారు.

ముప్పు వాటిల్లిన దేశ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పరిరక్షణకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని తెలిపారు. పాసిస్టు శక్తులతో పోరాడేందుకు రాహుల్ యాత్ర సాగుతుందని వివరించారు. రాహుల్ ఆధ్వర్యంలో సాగే భారత్ జోడో యాత్ర 2 దేశవ్యాప్తంగా 6713 కిలోమీటర్ల దూరం సాగుతుంది. 110 జిల్లాల పరిధిలోని 100 లోక్‌సభ స్థానాలు, 337 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మార్గాల మీదుగా ఈ యాత్ర ఉంటుంది. మణిపూర్‌లో ఆరంభమైన ఈ యాత్ర 67 రోజులకు మార్చి 20వ తేదీన ముంబై చేరుకుని ముగుస్తుంది. రాహుల్ జోడో న్యాయ్ యాత్రలో కాంగ్రెస్ సీనియర్ నేతలతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాజసింగ్‌కు బెదిరింపు కాల్స్..

**హైదరాబాద్,(వెలుతురు):** గోషామహాల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్ వచ్చాయి. రామనవమి శోభాయాత్ర చేస్తే.. చంపేస్తామంటూ ఎమ్మెల్యేకు బెదిరింపులు వచ్చాయి. దీనిపై స్పందించిన రాజాసింగ్... 'ఫోన్‌లో కాదు దమ్ము ఉంటే నేరుగా రావాలని' సవాళ్లు విసిరారు. 7199942827, 4223532270 నంబర్స్ నుంచి తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని తెలిపారు. గతంలో కూడా ఇదే తరహాలో రాజసింగ్‌కు బెదిరింపు కాల్స్ వచ్చాయి. అయోధ్యలో రాముని ప్రాణ ప్రతిష్ట నేపథ్యంలో రాజసింగ్‌కు తాజాగా బెదిరింపులు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

కాగా కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే రాజా సింగ్ రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ (అప్పటి డీజీపీ)కు లేఖ రాశారు. తనను చంపుతామంటూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనకు ఏ ఏ నెంబర్ల నుంచి కాల్స్ వచ్చాయో.. ఆ జాబితాను డీజీపీకి రాసిన లేఖలో వివరించారు. తనను చంపుతామంటూ పాకిస్థాన్ నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా కూడా చెప్పారు.

# నేటి నుంచి దావోస్‌లో డబ్ల్యుఇఎఫ్ భేటీ

**దావోస్, (వెలుతురు):** వార్షిక 54వ ప్రపంచ ఆర్థిక సమాఖ్య (డబ్లుఇఎఫ్) సదస్సు సోమవారం నుంచి ఐదురోజుల పాటు దావోస్‌లో జరుగుతాయి. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పలు అంతర్జాతీయ స్థాయి కీలక క్లిష్ట సమస్యలు ఇందులో ప్రస్తావనకు వస్తాయి. భారత్, ఉక్రెయిన్,ఫ్రాన్స్ , చైనా వంటి పలు దేశాల నుంచి దాదాపు 2800 మందికి పైగా ప్రముఖ నేతలు ఈ భేటీకి హాజరవుతారు. వాతావరణ, పర్యావరణ అంశాలు, ఘర్షణలు, ఫేక్ న్యూస్ వంటి సమస్యలపై ఈ వేదిక ద్వారా పరిష్కారానికి చర్చలు జరుగుతాయి. దావోస్‌లోని అల్పైన్ రిసార్ట్ ఈ ప్రపంచ స్థాయి సదస్సుకు వేదిక అయింది. స్విట్జర్లాండ్‌లోని దావోస్ ఆలోచనల మేధోమథన వేదిక అవుతుందని ఆశిస్తున్నారు. సదస్సుకు 60 మందికి పైగా దేశాధినేతలు తరలివస్తున్నారు. భారతదేశం తరఫున కేంద్ర మంత్రులు స్మృతి ఇరానీ, అశ్విని వైష్ణవ్, హర్దీప్ పూరి, ముగ్గురు సిఎంలు తెలంగాణకు చెందిన ఎ రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర నుంచి ఏక్‌నాథ్ షిండే, కర్నాటక నుంచి సిద్ధరామయ్య ఈ సదస్సుకు హాజరవుతారు.

జనవరి 15 నుంచి 19వరకూ ఈ సదస్సు నిర్వహిస్తారు. భారత్ తరఫున ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్, ఉత్తరప్రదేశ్ మంత్రులు, వ్యాపార దిగ్గజాలు గౌతమ్ అదానీ, సంజీవ్ బజాజ్, కుమార మంగళం బిర్లా, ఎన్ చంద్రశేఖరన్, నదీర్ గోద్రేజ్, సజ్జన్ జిందాల్, రోషిణి నాడార్ మల్హోత్రా , నందని నిలేకని, రిషాద్ ప్రేమ్‌జీ, సుమంత్ సిన్హా వివిధ కంపెనీల సిఇఓలు కూడా వస్తున్నారు. ఇక ప్రపంచ స్థాయి నేతలలో ఫ్రెంచ్ అధ్యక్షులు ఎమ్మాన్యుయెల్ మెక్రాన్, చైనా ప్రధాని లి కియాంగ్, ఇయూ ప్రెసిడెంట్ ఉర్సులా వోన్ డెర్, ఉక్రెయిన్ అధ్యక్షులు వోల్డిమిర్ జెలెన్‌స్కీ, అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ , అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులివన్ వంటి వారు తరలిరానున్నారు. ఈ సదస్సులో ప్రత్యేకించి ఇప్పటికీ రగులుతున్న ఉక్రెయిన్




యుద్ధం, చల్లారని హమాస్, ఇజ్రాయెల్ ఘర్షణ వంటి అంశాలు ప్రస్తావనకు వస్తాయి. వీటి వల్ల అంతర్జాతీయ స్థాయిలో తలెత్తుతున్న ఇతరత్రా పర్యవసనాల గురించి కూడా చర్చలు జరుగు తాయి. మిడిలిస్టుకు చెందిన కీలక దేశాల విదేశాంగ మంత్రులు కూడా రానున్నారు.

దక్షణ కొరియా అధ్యక్షులు హన్ డక్ సూ , స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంఛేజ్ , స్విస్ ప్రెసిడెంట్ వియోలా అంహెర్డ్, బెల్జియం ప్రధాని , ఇరాక్ అధ్యక్షులు, నెదర్లాండ్స్, శ్రీలంక, వియత్నాంల దేశాధినేతలు కూడా రానుండ టంతో ఈభేటీ విస్తృతస్థాయి ప్రపంచ వేదికగా మారుతోంది.

ఐరాస జనరల్ సెక్రెటరీ ఆంటోనియో గుటెర్రస్, ఐఎంఎఫ్ ఎండి క్రిస్టాలినా, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షులు అజయ్ ఎస్ బంగా, నాటో సెక్రెటరీ జనరల్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధ్నామ్ గెబ్రెయెసస్ కూడా హాజరుకానుండటంతో పలు ఆర్థిక కీలక విషయాలపై సమగ్ర చర్చకు వీలేర్పడుతుంది. 800కు పైగా ప్రపంచ ప్రముఖ స్థాయి సిఇఓలు, ఛైర్‌పర్సన్స్ కూడా వస్తారు. టెక్ దిగ్గజాలు, యునికార్న్, 35 మందికి పైగా సాంస్కృతిక విశి ష్టులు కూడా తరలిరానున్నారు.

# ఉచిత 5జి సేవలు ఇక కట్!

### త్వరలోనే చార్జీలు వసూలు చేయనున్న జియో, ఎయిర్‌టెల్

**ముంబయి, (వెలుతురు):** ఖర్చులను తట్టు కోవడం కోసం టెలికాం రంగ సంస్థలు టారిఫ్‌లను పెంచడానికి సిద్ధమవుతున్నాయి. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ ప్రీమియం కస్ట మర్లకు ప్రస్తుతం అందించే తమ అన్‌లిమిటెడ్ ఫ్రీడేటా ప్లాన్‌లను ఆపేసే అవకాశం ఉంది. ఆదాయం పెంపునకు ఈ ఏడాది జూన్‌నుంచి 4 జితో పోలిస్తే 5 జి సేవలకు కనీసం 510శాతం ఎక్కువ చార్జి విధించవచ్చని టెలికాం రంగ నిపుణులు చెబుతున్నారు. టెలికాం కంపెనీలు 5జి నెట్‌వర్క్ కోసం భారీగా పెట్టుబడి పెట్టాయి. ఈ ఖర్చును రాబట్టుకోవడానికి 2024 సెప్టెంబర్ త్రైమాసికంలో రెండు టెలికాం అపరేటర్లు మొబైల్ టారిఫ్‌లను కనీసం 10 శాతం పెంచాలని భావిస్తున్నట్లు సమాచారం.




కస్టమర్లను 5జికి అలవాటు చేయడానికి, ఇప్పటికే ఉన్న వినియోగదారులను ఆకర్షించడం కోసం ఈ రెండు కంపెనీలు 5జి అన్‌లిమిటెడ్ డేటా ఆఫర్లతో పాటుగా 4జి ధరలకే 5జి డేటాను అందిస్తున్నాయి.

జనం 5జికి అలవాటు పడినందున టెలికాం కంపెనీలు మానిటైజేషన్‌పై దృష్టిమరల్చినట్లు నిపుణులు చెబుతున్నారు. ఈ రెండు సంస్థలు త్వరలోనే 5జి కోసం ప్లాన్‌లను ప్రకటించవచ్చని జెఫ్రీన్ ఓ రిసెర్చ్ నోట్‌లో తెలియజేసింది.



# కుమ్మరిగూడలో అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ...

**ఘనంగా అయోధ్య రామ మందిరం అక్షింతలు నవాబుపేట మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో పంపిణీ కార్యక్రమం..**

**ప్రతి గడప గడపకు పంపిణీ చేసిన గ్రామస్తులు ఉపసర్పంచ్ గోపాలకృష్ణ**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** అయోధ్య రామ మందిరం నుంచి అక్షింతలు నవాబుపేట మండలంలోని కుమ్మరిగూడ గ్రామానికి రావడం జరిగింది. ఆ అక్షింతలను ఎంతో పుణ్య కార్యక్రమంగా ప్రజలు భావిస్తారు. అయోధ్య రామమందిరం నుంచి వచ్చినటువంటి అక్షింతలను గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున భజన మండలితో కుమ్మరిగూడెం గ్రామంలో హనుమాన్ గుడి సన్నిధిలో ఉంచారు. అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేసే అవకాశం ఏ జన్మలో చేసిన పుణ్యమో కానీ తమకు లభించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని కుమ్మరిగూడ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ, గ్రామ పెద్దలు అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం కుమ్మరిగూడ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షంతల ఇంటింటికి పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణం ప్రతి ఒక్క హిందువు కల అని అన్నారు. అయోధ్య నుండి తీసుకు వచ్చిన పూజిత అక్షింతలు ప్రతి ఇంటి గడప గడపకు చేరవేయడం జరిగిందని చెప్పారు. ఈ నెల 22న అయోధ్యలో జరుగబోయే రాముని ప్రాణ ప్రతిష్ఠ రోజు తమ పూజా గదిలో పూజాది కార్యక్రమాలు చేసి పూజిత అక్షంతలు తమ తలపై వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి గూడ ఉపసర్పంచ్ గోపాల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె అంజయ్య, పి. గోపాల్, ఈ. శ్రీనివాస్ రెడ్డి, జి. విట్టల్ రెడ్డి, ఈ బ్రహ్మానంద రెడ్డి, పిట్టల అనంతయ్య, భజన భక్తులు జి. మల్లయ్య, కె. అంజయ్య, డి. ఎల్లయ్య, గోపాల్ రెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్, శ్రీకాంత్, నవీన్ గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** యువకులు చదువులతోపాటు క్రీడల్లోనూ సత్తా చాటాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దోనూరు జైపాల్ రెడ్డి , గుడిమల్కాపురం ఎంపిటిసి శివరాత్రి కవితా సాగర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జక్కిడి ధనవంత్ రెడ్డి స్పాన్సర్స్ వ్యవహరిస్తున్న మునుగోడు నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు మాజీ మేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదివారం బహుమతి ప్రధానం చేశారు.

మొదటి బహుమతి డకు తండా, రెండో బహుమతి నాంపల్లి జట్టు, మూడో బహుమతి నారాయణపురం జట్టు విజేతగా నిలిచాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బెల్ట్ షాప్ లో నిషేధంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అదేవిధంగా పూర్తిస్థాయిగా సహకరిస్తానని అన్నారు.

బెల్ట్ షాపుల నిర్వహించే వారి సమాచారం అందజేస్తే 2000 నజరానా అందజేస్తామని తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు సుర్వి యాదయ్య, మన్నే చిత్రసేనారెడ్డి, సామల భాస్కర్, దోనురు శేఖర్ రెడ్డి, శ్రీను నాయక్ , దోడ యాదవ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం, కూసుకుంట్ల సత్తిరెడ్డి ,మన్నే ఇంద్రసేనారెడ్డి , పల్లె గోవర్ధన్ రెడ్డి,వీరమల్ల వెంకటేష్ , రసాల వెంకటేశం పాల్గొన్నారు.

# యసంగి పంట కోసం రంగనాయక సాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయాలి

**రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఫోన్ చేసి కోరిన ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దపేటటౌన్,వెలుతురు జనవరి14:** మిడ్ మానేరు అనంతగిరి రిజర్వాయర్ నుండి 1.50 టి ఎం సి నీటిని పంప్ చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని ఫోన్ చేసి కోరిన ఎమ్మెల్యే హరీష్ రావు సానుకూలంగా స్పందిస్తూ నీటి పారుదల శాఖ అధికారులతో చర్చించి నీటి విడుదల కు హామీ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...

**ఆందోళనలో ఉన్న రైతాంగం పక్షాన**

**మరోసారి మంత్రికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే హరీష్ రావు**



సిద్దిపేట రైతాంగం యాసంగి పంటకు నీళ్లు లేక ఆందోళన చెందుతున్న దృష్ట్యా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రంగనాయక సాగర్ లోకి నీటిని పంప్ చేయాలని రాష్ట్ర నీటి పారుదుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి నీటి లభ్యత ఉన్న మిడ్ మానేరు లేదా అనంతగిరి రిజర్వాయర్ నుండి 1.50టి ఎం సి నీటిని వెంటనే పంప్ చేయాలని ఫోన్ చేసి కోరారు ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హరీష్ రావు



గారు మంత్రి ని కల్సి రంగనాయక సాగర్ లోకి నీటిని విడుదల చేయాలని లేఖ ఇవ్వడం జరిగిన విషయం తెల్సిందే45-55 వేల ఎకరాల పంట దిగుబడి పెరిగి నీళ్ల లేక రైతాంగం ఆందోళన లో ఉన్న విషయాన్ని మంత్రి కి ఫోన్ లో వివరించారు గత మూడు సంవత్సరాలుగా జిల్లా సాగు భూములకు రంగనాయక సాగర్ ద్వారా సాగునీరు అందజేయడం జరిగిందని.దీని వల్ల పంట దిగుబడి పెరిగి రైతుల బతుకుల్లో సంతోషం నిండింది. ఈ యేడు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో యాసంగి పంటకు సరిపోయే నీరు రిజర్వాయర్ లో లేక రైతాంగం ఆందోళనకు గురవుతున్నదని చెప్పారు యాసంగికి నీళ్లు అందించాలంటే మూడు టీఎంసీల నీరు ఉండాలి. కానీ ప్రస్తుతం రంగనాయక సాగర్ రిజర్వాయర్ లో 1.50 టీఎంసీ మాత్రమే ఉంది. తమరు రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని నీటి లభ్యత ఉన్న మిడ్ మానేరు నుండి లేదా అంతగిరి రిజర్వాయర్ నుండి వెంటనే 1.50 టీఎంసీల నీళ్లు రంగనాయక సాగర్ కు వచ్చే విధంగా పంపింగ్ చేయాలని కుడి ఎడమ కాలువలకు నీటిని లిఫ్ట్ చేసే విధంగా అధికారులకు తక్షణమే ఆదేశించాలని కోరారు అదేవిదంగా మల్లన్న సాగర్ ద్వారా రైతులకు నీళ్లు అందించాలని ఈ సందర్భంగా కోరారు ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఇరిగేషన్ అధికారులతో చర్చించి నీటి పంప్ కు ఆదేశాలు ఇస్తా అని హామీ ఇచ్చారన్నారు.

# నవాబుపేటలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు...

**యువకులను అభినందించిన గ్రామస్తులు...**



**చిగురుమామిడి వెలుతురు జనవరి 14:** మండలంలోని నవాబుపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 2005-2006పదవ తరగతి పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలను నిర్వహించారు. రంగవల్లులు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని,సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అతిధులు తెలిపారు. కీర్తిశేషులు మాజీ ఎంపీటీసీ సభ్యులు కూతురు శ్రీనివాస్ రెడ్డి వారి పదవి కాలంలో ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. కూతురు శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని కోరారు. ఈ ముగ్గుల పోటీల్లో దాదాపు 50మంది మహిళలు ఎంతో ఉత్సాహంతో పాల్గొని, రంగురంగుల ముగ్గులు వేసి ఆలోచింపజేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 5వేలు, ద్వితీయ బహుమతిగా 3వేలు, తృతీయ బహుమతిగా ఒక్క వెయ్యి రూపాయలను అందజేశారు.


గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించడంతో పెద్ద ఎత్తున పండుగ వాతావరణం నెలకొంది. గెలుపొందిన వారికి బహుమతులను 15వేలు శ్రీనివాస్ రెడ్డి కుమారులు, మాజీ సర్పంచ్ కీర్తిశేషులు కాంతాల నారాయణరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 5వేలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు మంకు స్వప్న శ్రీనివాస్ రెడ్డి,ఉపసర్పంచ్ ఎనగందుల రాజయ్య, వార్డు సభ్యుడు మాడ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి కుమారులు సంపత్ రెడ్డి, జలపతి రెడ్డి,శ్రీపతి రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,గ్రామస్తులు హనుమాన్ల సత్యనారాయణ, 2005-06 బ్యాచ్ ఆర్గనైజర్లు గుళ్ల ప్రసాద్, గుళ్ల వెంకటేష్, గుళ్ల సంపత్, దామా పండరి, కడారి తిరుపతి,కేతిరెడ్డి రాఘవ రెడ్డి, ఎంద్రా శ్రీనివాస్,దుర్గం కృష్ణమూర్తి, కంది స్వామి, వరుకోలు రవి, వెంకటేష్, బుర్ర మల్లేష్,గుళ్ల నాగరాజు, పిల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ పండగలు సంతోషంగా జరుపుకోవాలి

**- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి( వెలుతురు న్యూస్):** భోగి పండగను పురస్కరించుకొని వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ. అర్ధ. సుధాకర్ రెడ్డి గారు యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి వికారాబాద్ పట్టణంలో సరదాగా గాలిపటలు ఎగర వేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలందరూ సంక్రాంతి పండగను సంతోషంగా జరుపుకోవాలని నూతన సంవత్సరంలో వొచ్చే మొదటి పండగ అందరి జీవితాల్లో ఆనందం నింపాలని సుధాకర్ అన్న సంతోషం వ్యక్తం చేసారు.







తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ...
సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు
ఏమగోని చంద్రయ్య గౌడ్
అసిస్టెంట్ కమీషనర్
కె.శ్రీనివాస్
ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్
సుభాష్
ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్
పాలెం విష్ణుగౌడ్
సబ్ ఇన్‌స్పెక్టర్
కుర్మనాయకులు
సబ్ ఇన్‌స్పెక్టర్
లక్ష్మీనారాయణ
సబ్ ఇన్‌స్పెక్టర్
జె.జీవన్ కిరణ్
అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్
TELANGANA STATE POLICE
మద్య నిషేధ & (ఎన్‌ఫోర్స్‌మెంట్) అబ్కారీ శాఖ, రంగారెడ్డి జిల్లా


సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు
దేవరకొండ నియోజకవర్గ
మరియు తాటికోల్
గ్రామ పంచాయతీ
ప్రజలకు,
కాంగ్రెస్ పార్టీ
కార్యకర్తలకు,
బంధుమిత్రులకు
శ్రేయోభిలాషులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ జాలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్
సర్పంచ్: తాటికోల్ గ్రామ పంచాయితి
మహిళ అధ్యక్షురాలు: తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం
ప్రధాన కార్యదర్శి: తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్
భారత్ జోడో యాత్రి




**తుళ్ళ వసంత నర్సింహా గౌడ్ - తుర్కయంజాల్ మున్సిపాలిటి, బిజెపి అధ్యక్షులు**

రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళ మోర్చ ఉప అధ్యక్షురాలు





# ఘనంగా అయోధ్య రామయ్య అక్షింతల వితరణ

**కొల్చారం, జనవరి 14 (వెలుతురు న్యూస్):**
మండల కేంద్రమైన కొల్చారంలో ఆదివారం ఘనంగా అయోధ్య రామయ్య అక్షింతల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు, యువకులు, భక్తుల ఆధ్వర్యంలో సీతారామ, లక్ష్మణుల విగ్రహాలను పల్లకిపై ఉంచి గ్రామ పురోహితులు శ్రీనివాస శర్మ మంత్రోచ్చరణలతో గ్రామ ప్రవేశ మార్గంలో ఉన్న హనుమాన్ ఆలయం నుంచి గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ వీరభద్ర ఆలయం వరకు అక్కడి నుండి శివాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. దారి పొడవునా శ్రీరామ జయ జయ ద్వానాలతో, శ్రీరాముని కీర్తనలు, భక్తుల ఆటలు, పాటలతో ఊరేగింపు ముందుకు సాగింది. ఈ సందర్భంగా భక్తులు జూలకంటి సంగమేశ్వర్ మాట్లాడుతూ ఆది, సోమవారాల్లో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ అయ్యోద్ధ అక్షింతలు పంచుతామన్నారు. ఈనెల 22న అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ట ఉత్సవ కార్యక్రమం సందర్భంగా ప్రజలు ప్రతి ఇంటిలో మంగళ స్నానాలు చేసి ఐదు జ్యోతులను వెలిగించి, దర్శించుకుని తమ తమ పూజా మందిరాలలో ఈ అక్షింతలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమాదేవి రాజా గౌడ్, ఉప సర్పంచ్ నింగొల్ల చెన్నయ్య, ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్, గ్రామ పెద్దలు ముత్యం ప్రవీణ్ కుమార్, వడ్ల ప్రభాకర్, జూలకంటి సంగమేశ్వర్, పాండ్ర వెంకటేశం, అరికెల నాగరాజు, ఎండుగుల కృష్ణ, రామకృష్ణ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, ఆశన్నగారి అంజయ్య, నాగూరి మనోహర్, పాండ్ర శ్రీనివాస్, రాజేందర్ గౌడ్, యాదగిరి, రాజిరెడ్డి, నాగేందర్, భాస్కర్, సంఘమిత్ర యువజన సంఘం సభ్యులు, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.





# ముగ్గుల పోటీలు మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తాయి...

### వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుద్దెనపల్లిలో పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు...
### రాజశేఖర్‌ను అభినందించిన ఎస్సై జన్ను ఆరోగ్యం..

**సైదాపూర్, వెలుతురు జనవరి 14:**
ముగ్గుల పోటీలు మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితిస్తాయని, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎస్సై జన్ను ఆరోగ్యం తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మణికంఠ మోడ్రన్ రైస్ మిల్ నిర్వాకుడు ఉడిగె విజయ రాజశేఖర్ సహకారంతో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై జన్ను ఆరోగ్యం హాజరై మాట్లాడారు. మహిళలు వేసిన ముగ్గులు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా, ముగ్గులు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయని అభినందించారు. యువకులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేయాలని వారిని అభినందించారు. సామాజిక సేవలో యువత భాగస్వామ్యం అయినప్పుడే ఆ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ



బహుమతి 2016, ద్వితీయ బహుమతి 1016, తృతీయ బహుమతి 516లు ఎస్సై చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎస్సై ఆరోగ్యంను, రైస్ మిల్ యజమాని ఉడిగే విజయ రాజశేఖర్ లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటిపల్లి యుగంధర్ రెడ్డి, ఉపసర్పంచ్ హరీష్ పటేల్, వార్డు సభ్యుడు తాళ్లపల్లి వెంకన్న, వాకర్స్ అసోసియేషన్ కోఆర్డినేటర్ వేముల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కోడం కిషన్, ఉపాధ్యక్షులు కొల్ల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందా వెంకటేష్, కోశాధికారి నెమలికొండ సురేష్ తదితరులు పెద్దఎత్తున హాజరై ముగ్గులను తిలకించారు.



# ఖిజర్ యఫై గోల్డ్ కప్ విజేతగా నిలిచిన ధారసింగ్ ఎలెవన్ సంగారెడ్డి జట్టు

### రన్నర్‌గా నిలిచిన శేకపూర్ సిసి జట్టు


**జహీరాబాద్, 14 జనవరి వెలుతురు :**
ఖిజర్ యఫై గోల్డ్ కప్ విజేతగా ధారసింగ్ ఎలెవన్ సంగారెడ్డి జట్టు నిలిచింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగా రెడ్డి స్టేడియం మైదానంలో గత వారం లో జరిగిన ఖిజర్ యాఫై గోల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ లో 15 జట్లు తలపడ్డాయి. ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సందర్బంగా జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ రోజు జరిగిన ఖిజర్ యఫై




గోల్డ్ కప్ ఫైనల్ పోటీల్లో ధారసింగ్ ఎలెవన్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తూ నిర్ణిత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 195 పరుగులు చేయగా శేకపూర్ సిసి 196 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శేకపూర్ జట్టు 20 ఓవర్లలో 182 పరుగులకు అలౌట్ అవ్వడంతో 13 పరుగుల తేడాతో శేకపూర్ సిసిపై విజయం సాదించి ఖిజర్ యఫై గోల్డ్ కప్ ఛాంపియన్ గా ధారసింగ్ ఎలెవన్ జట్టు నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా జేసీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా యుద్వీర్ శేకపూర్ నిలిచారు. యుద్వీర్ కు 50 వెయ్యిల రూపాయలను జడ్పి చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి ఇవ్వగా ట్రోఫీని మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, విన్నర్ ట్రోఫీని మాజీ మంత్రి హరీష్ రావు ఇవ్వగా, రన్నర్ ట్రాఫిని ఎంపీ బిబి పాటిల్, రన్నర్ జట్టుకు 3 లక్షల 33 వేల 333 రూపాయలు ఎమ్మెల్యేలు మానిక్ రావు, చింత ప్రభాకర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. విజేత జట్టు ధారసింగ్ ఎలెవన్ కు నేషనల్ హాజీ కమిటీ మేంబర్ ఐజాజ్ హుస్సేన్, ఖిజర్ యఫై చేతుల మీదుగా 5 లక్షల 55 వెయ్యిల 555 రూపాయలు ప్రధానం చేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును జెసి కి జైపూర్ కార్పోరేటర్ మొహమ్మద్ జక్రియా చేతుల మీదుగా ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ జహీరాబాద్ కు ఖిజర్ క్రికెట్ టోర్నమెంటు నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి క్రికెట్ ఆటగాళ్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తో మాట్లాడి జహీరాబాద్ బాగారెడ్డి క్రీడా మైదానాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.

# గడపగడపకు అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ...

**శంకరపట్నం మండలం వెలుతురు జనవరి 14:**
శంకరపట్నం మండలం గద్దపాకలో అయోధ్య రామయ్య



అక్షింతలను గడపగడపకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ ఆ యొక్క రాములవారి గుడి నమూనా చిత్రపటాన్ని మరియు అక్షింతలను



దైవ భక్తితో స్వీకరించారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట సమయానికి అందరూ కూడా తమ ఇంటి వద్ద 5 దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో ఆ యొక్క కార్యక్రమాన్ని వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ జిల్లా బాధ్యులు అలివేలు సమ్మిరెడ్డి, పలకల రాజిరెడ్డి, జంగ జైపాల్ , ఆర్ఎస్ఎస్ బాధ్యులు ,హనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యులు, ఫాలో శంకరయ్య ఇజిగిరి ఐలయ్య ,భూమా శ్రీనివాస్, చతురాల మల్లేశం, పైడిమల్ల అరవింద్, మాచర్ల వీరస్వామి ,విక్రమ్, జంగా సతీష్ ,నందికొండ మల్లారెడ్డి, రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల జీవితాల్లో భోగి భోగ భాగ్యాలు సంక్రాంతి కొత్త కాంతి కనుమ కనువిందు కలుగాలనీ జిల్లా ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు

### - మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట టౌన్ వెలుతురు జనవరి14:**



జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా హరీష్ రావు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు ప్రజలందరు సుఖసంతో షాలతో సుబిక్షంగా ఉండాలని పసిడి పంటలతో పరిడ విల్లాలన్నారు ఈ భోగి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలి అని కనుమ పండగ కను విందుగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అని భగవంతున్నీ కోరుకున్నారు ప్రజలందరికి శుభం చేకూరాలని ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు...

# ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలు

**నంగునూర్ మండలం, వెలుతురు జనవరి14:**
నంగునూర్ మండలం ఖానాపూర్ గ్రామంలో అయోధ్య పూజిత అక్షింతలు వైభవంగా నిర్వహించారు.అయోధ్య నుండి వచ్చిన శ్రీ రాముడి అక్షింతలు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం అక్షింతల కలశంతో జై శ్రీ రామ్ నినాదాలతో ర్యాలీ భక్తులు భజన పాటలతో ఇంటింటికి తిరుగుతూ



అక్షింతలను భక్తులకు పంపిణీ చేశారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి అక్షింతలను స్వీకరించారు.
కార్యక్రమంలో వంటెరు జయపాల్ రెడ్డి వంటేరు రాజశేఖర్ రెడ్డి అనుముల హన్మంత రెడ్డి గొట్టం రంగారెడ్డి కసాని చెన్న రెడ్డి మొగుళ్ళ యాదవ రెడ్డి తోట యాదగిరి తెలు శ్రీశైలం కాయిత కృష్ణమూర్తి బల్ద మల్లేశం, శనిగరం రాజు కోడెల రమేష్ జెట్ట రాజు మంచె సిద్ధయ్య బండి క్రాంతి గుండెల్లి మహేష్, గుండెల్లి శ్రీకాంత్ పెంబర్తి అనిల్ గుండెల్లి రాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రాలగొందిలో అభయాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

**సిద్దిపేట రురల్, వెలుతురు జనవర14:**
గుర్రాలగొందిలోని అభయాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో 7వ సారి ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేయడం జరిగింది. అందంగా ముగ్గురు వేసినటువంటి వారిలో మొదటి బహుమతి ముంజ లత, రెండవ బహుమతి ఎల్లముల తేజస్విని మూడో బహుమతి సురగొని శిరీష నాల్గోవ బహుమతి గొల్లపల్లి హర్షిణి మరియు ముగ్గుల పోటీలలో పాల్గొన్న 50



మంది మహిళలకు చిన్నారులకు ప్రోత్సాహ బహుమతి ఇవ్వడం జరిగింది బహుమతి ప్రధాన కార్యక్రమంలో గ్రామ పురోహితులు బాలకృష్ణ శర్మ ఎంపిటిసి ఆకుల హరీష్ కవి ఉండ్రాళ్ల రాజేశం దేవస్థాన కమిటీ సభ్యులు ఉండ్రాళ్ల తిరుపతి ఆకుల శ్రీను బొల్లి వాజ్పేయి దుబ్బాక తిరుపతి బట్టు శ్రీనివాస్ పటెండ్ల సతీష్ బట్టు అరవింద్ పటేండ్ల సాయి కుమార్ భామండ్ల రామ్ లక్ష్మణ్ ఉండ్రాళ్ళ శ్రీవర్ధన్ తోకల రాజుయాదవ్ బామండ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు గాంధీనగర్ కాలనీలో భోగి మంటలు

**మునుగోడు వెలుతురు జనవరి 14:** మునుగోడు గాంధీనగర్ కాలనీలో భోగి పండుగ సందర్భంగా కాలనీవాసులు కలిసి భోగి మంటలు వేశారు ఈ కార్యక్రమంలో ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ చైర్మన్ బొడ్డు నాగరాజుగౌడ్ మునుగోడు మండల కేబుల్ టీవీ అధ్యక్షుడు సింగం శివయ్య చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు సంగిశెట్టి పరమేశ పాలకూరి లక్ష్మయ్య వార్డు నెంబర్ యాట రామస్వామి మునగాల శ్రీనివాస్ చారి ఎర్రసాని నగేష్ సాగర రమేష్ ఎంపల్ల కిషన్ రాజు బకటట్ల అంజయ్య హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వెలుతురు తెలుగు దిన పత్రిక CLASSIFIEDS















# నిరంతరం సి(శు)ద్ధిపేటకై శ్రమిస్తున్న సఫాయి అన్నా... మీకు సలాం...

### - మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట టౌన్, వెలుతురు జనవరి 14:**
సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వచ్ సర్వేక్షన్ లో దక్షణ భారత దేశంలోనే సిద్దిపేట కు క్లిన్ సిటీ అవార్డ్ వచ్చిన నేపథ్యం లో మున్సిపల్ కార్మికులను సన్మానించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.
ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఈ సంక్రాంతి మీ తో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.

క్లినెస్ట్ సిటీ ఆఫ్ తెలంగాణ అండ్ సౌత్ ఇండియా గా సిద్దిపేట అవార్డు (చెత్త సేకరణలో సమర్ధవంతంగా నిర్వహణ) సాధించడం మనందరికీ గర్వకారణం ఇందుకు కృషి చేసిన మున్సిపాలిటీ కౌన్సిలర్లు అధికారులు అభినందనలు.. పారిశుధ్య కార్మికులు సామాజిక వైద్యులు శుద్ధిపేట స్ఫూర్తి



నిరంతరం కొనసాగాలి.. ఈ అవార్డు సిద్దిపేట ప్రజలకు అంకితం. ప్రజల భాగస్వామ్యం లేనిది అనుకున్న లక్ష్యం నెరవేరడం సాధ్యం కాదు. సిద్దిపేట వారి సొంత ఇంటిగా భావించి శుద్ధిపేట గా నిలబెట్టారు. అదరికి మరొక్క సారి అభినందనలు శుభాకాంక్షలు.

వైద్యులు రోగాలు వచ్చిన తర్వాత చికిత్స అందిస్తే మీరు రోగాలు రాకుండా కాపాడుతున్న సామాజిక వైద్యులు.

ప్రజల ప్రాణాలు కాపాడుతున్న సఫాయి అన్నా మీకు సలాం మున్సిపల్ అధికారులు సిబ్బందికి చేతులెత్తి మొక్కుతున్నా అభివృద్ధి చెందిన దేశాల్లో రోడ్లు క్లీన్ గా ఉంటాయి అక్కడ పరిశుభ్రత బాగుంటుంది అని అంటుంటారు. నిజమే అక్కడ క్లీన్ గా ఉంటాయి అది అధికారులు లేదా అక్కడి ప్రజా ప్రతినిదుల ఘనత మాత్రమే కాదు ప్రజల గొప్పతనం కూడా

చెత్త వేయడం సఫాయి వారు వచ్చి తీయటం కాదు. అసలు చెత్తను అక్కడి ప్రజలు రోడ్ల మీద వేయరు. చాక్లెట్ కవర్ అయినా జేబులో పెట్టుకొని వెళ్లి డస్ట్ బిన్ లో వేస్తారు.

మన సిద్దిపేట ప్రజలు కూడా అలా ఉన్నతంగా ఆలోచించే స్థాయికి వెళ్ళారు. ఒకనాడు ఒక ఆటో డ్రైవర్ తమ్ముడు మాట్లాడే వీడియో చూసా కొత్తగా సిద్దిపేటకు వచ్చిన ఓ ప్యాసింజర్ కు చెబుతున్నడు చాక్లెట్ కవర్ అయినా చిత్తు కాగితం అయినా డస్ట్ బిన్ లోనే వేస్తాం అని.

నాకు కడుపు నిండిన సంతోషం కలిగింది. ప్రజల్లో ఇంత పెద్ద మార్పు రావడం వెనుక అధికారులు ప్రజా ప్రతినిధుల కృషి ఉంది. మీకు అభినందనలు.

చెత్త వేయడం సఫాయి వారు వచ్చి తీయటం కాదు. అసలు చెత్తను అక్కడి ప్రజలు రోడ్ల మీద వేయరు. చాక్లెట్ కవర్ అయినా జేబులో పెట్టుకొని వెళ్లి డస్ట్ బిన్ లో వేస్తారు.

సిద్దిపేట అంటే పందులు చెత్త చేదారం ఎక్కడ చుసిన దుర్గందం దుర్వాసన ఇది ఒకప్పటి సిద్దిపేట మాట సిద్దిపేట స్వచ్చత పరిశుభ్రత పచ్చదనము సిద్దిపేట నేడు శుద్ధిపేటగా మారింది పారిశుధ్య కార్మికులు కష్టం నేడు సిద్దిపేట పరిశుభ్ర పట్టణం ఈ అవార్డు లో మీ కృషి అనిర్వచనం
భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ మున్సిపాలిటీలకు అత్యుత్తమ పట్టణాలకు అవార్డులు ప్రకటిస్తున్నారంటే అందులో సిద్దిపేట పేరు ఉండాల్సిందే
అనేలా అవార్డులు మనకు దక్కాయి
అవార్డు రావడం లో ప్రజల భాగస్వామ్యం ఒక వైపు ప్రజాప్రతినిధులు చొరవ ఒక వైపు కార్మికుల కష్టం మరో వైపు
సిద్దిపేట ప్రజల సహకారం ఎంతో గొప్పది ఈరోజు వారు ప్రతి పనిలో అందిస్తున్న కృషి నె మనము అందుకున్న ప్రతి ఫలం
అవార్డు అంటే సిద్దిపేట సిద్దిపేట అంటే అవార్డు అనే స్థాయి లో సిద్దిపేట చేరింది అంటే అది మీ అందరి కృషి చేయి చేయీ కలిపి సమిష్టి కృషి చేసి నేడు సిద్దిపేట ఆదర్శ పట్టణం గా చేసుకున్నాము నడుద్దాం నడుస్తు చెత్తను వేరు చేద్దాం అంటూ కల్సి కట్టుగా కౌన్సిలర్స్ తెచ్చిన చైతన్యం ఈ అవార్డు కు నిదర్శనం... ఈ కార్యక్రమం కొనసాగాలి...

### 22 జాతీయ అవార్డు లు సాధించిన ఘనత సిద్దిపేట కు దక్కింది..

2012– క్లీన్‌సిటీ ఛాంపియన్‌షిప్ అవార్డు– రాష్ట్ర స్థాయి
2015– ఎక్సలెన్స్ అవార్డు (పారిశుధ్య నిర్వహణ)– జాతీయ స్థాయి
2016– ఎక్సలెన్స్ అవార్డు (పారిశుధ్య నిర్వహణ)– జాతీయ స్థాయి
2016– హరిత మిత్ర అవార్డు– రాష్ట్ర స్థాయి
2016– స్కోచ్ అవార్డు (చెత్త సేకరణ)– జాతీయ స్థాయి
2016– మరుగుదొడ్ల నిర్మాణంలో ఓడీఎఫ్ సర్టిఫికెట్– జాతీయస్థాయి
2016– ఎక్సలెన్స్ అవార్డు– రాష్ట్ర స్థాయి
2017– రాష్ట్రీయ స్వచ్ఛ్ భారత పురస్కార్– జాతీయ స్థాయి
2017– ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు– సీఎం చేతుల మీదుగా
2017– ప్రతిష్టాత్మక ఐఎస్‌వో అవార్డు– జాతీయ స్థాయి
2018– వేర్వేరుగా చెత్తసేకరణలో స్కోచ్ అవార్డు– జాతీయ స్థాయి
2018– స్వచ్ఛత ఎక్సలెన్స్ అవార్డు– జాతీయ స్థాయి
2018– ఆరు పద్దతుల అమలులో స్కోచ్ అవార్డు– జాతీయ స్థాయి
2018– స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దేశంలో ప్రథమ స్థానం
2019– స్వచ్ఛత ఎక్సలెన్స్ అవార్డు– జాతీయ స్థాయి
2019– స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రెండవ స్థానం– జాతీయ స్థాయి
2021– ఇంటింటికి స్వచ్ఛమైన మంచినీటి సరఫరాలో స్కోచ్ అవార్డు– జాతీయ స్థాయి
2023 – క్లినెస్ట్ సిటీ అఫ్ సౌత్ ఇండియా

ఇది ఇలాగే కొనసాగాలి. దేశంలోనే పరిశుభ్రమైన పట్టణం ఏది అంటే తెలంగాణలో ఉన్న సిద్దిపేట అని గర్వంగా చెప్పుకునే స్థాయికి చేరాలి

రాష్ట్రం ఒకే ఒక్క మున్సిపాల్టీ కి జాతీయ స్థాయి అవార్డు ప్రకటిస్తే రాష్ట్ర ప్రభుత్వం నుండి అభినందనలు తెలపని పరిస్థితి

బిఆర్ఎస్ ప్రభుత్వం లో రాష్ట్రం లో ఎక్కడ అవార్డు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పిలిచి అభిందించే సంస్కృతి ఉండేది

-2023 సం లో దేశం లో 4416మున్సిపాల్టీలో 9స్థానం లో హైదరాబాద్ నిలిస్తే మన దక్షిణ భారత దేశం లో సిద్దిపేట ఫస్ట్ నిలిచింది

కానీ రాష్ట్ర ప్రభుత్వం తరుపున అభినందన ట్వీట్ ప్రెస్ నోట్ కూడా నోచుకోలేని దుస్థితి లో ఉన్నాము

అవార్డు వస్తే ఇంత కుల్లా ప్రజల ఆశీస్సులు ఉన్నాయి మనము ప్రజల వైపు నడుద్దాం

# భక్తితో, భజనతో అక్షతలు వితరణ పూర్తి..

**నవాబుపేట మండల కేంద్రంలో అయోధ్య శ్రీ శ్రీ శ్రీరాముల వారి పూజిత అక్షితల వితరణ మహోత్సవ కార్యక్రమం...**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి( వెలుతురు న్యూస్):**
ఎన్నో సంవత్సరాల కళ ఎంతో మంది హిందువులు,కరసేవకులు అయోధ్య భూమిని ముద్దాడుతు శ్రీరాముడి జన్మ స్థలం కోసం పోరాడి మరణాన్ని కూడా విజయంగా స్వీకరించిన వారి త్యాగంతో జనవరి 22న హిందువులందరూ తల ఎత్తుకునేలా భవ్య రామమందిరంలో రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేయుచూ... రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్య నుండి దేశంలో ప్రతి గడప గడపకు చేరేందుకు వచ్చిన అక్షతలను నవాబుపెట్ మండల కేంద్రంలో గ్రామ ప్రజలు అందరూ కలిసి ఉత్సాహంగా భజన కార్యక్రమాలతో పండగ వాతావరణంలో శ్రీ రామ నామం స్మరిస్తూ గ్రామంలో ఉన్న గడప గడపకు అక్షతలు వితరణ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని అక్షతల వితరణ కార్యక్రమం విజయవంతం చేశారు.



# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు...

### సంక్రాంతి పండుగకు ప్రత్యేక విశిష్టత..

### వనవాసి కళ్యాణ పరిషత్ క్షేత్ర సంఘటన

### మంత్రి తాడేపల్లి శివరామకృష్ణ...

**కరీంనగర్ వెలుతురు జనవరి 14:**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలు పట్టణంలోని వైశ్య భవన్లో ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన వనవాసి కళ్యాణ పరిషత్ క్షేత్ర



సంఘటన మంత్రి తాడేపల్లి శివరామకృష్ణ మాట్లాడుతూ
సంక్రాంతి పండుగను దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విభిన్నమైన సాంప్రదాయాలతో జరుపుకుంటారని, సంక్రాంతి పండుగకు ఓ ప్రత్యేక విశిష్టత ఉందని, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ జరుపుకునే 6 పండగలలో మకర సంక్రాంతి కూడా ఒకటన్నారు. ప్రకృతిని అనుసరించి జరుపుకునే పండుగ సంక్రాంతి అని , సూర్యుడు ప్రతినెల ఒక్కొక్క



రాశిలోకి ప్రవేశిస్తాడు ఈ మాసంలో మకర రాశిలోకి ప్రవేశిస్తాడు కాబట్టి మకర సంక్రాంతి అనే పేరు వచ్చిందని తెలిపారు. సంక్రాంతి నుండి రాత్రికాలం తగ్గి పగటి కాలం పెరుగుతుందన్నారు. అజ్ఞానం నుండి జ్ఞానం వైపు సమాజం పయనిస్తుందని భావించాలన్నారు .భీష్మ పితామహుడు ఉత్తరాయణ కాలం వరకు వీక్షించి ఇచ్చాపూర్వక మరణం పొందడం జరుగుతుందని... అందుకే ఈ కాలాన్ని పుణ్యకాలం అంటారని తెలిపారు. ముఖ్యంగా ఇది రైతుల పండగ, ఈ రోజున నువ్వులు బెల్లముతో కలిపిన ప్రసాదాన్ని స్వీకరిస్తారని, బెల్లం నుండి నువ్వులను ఏ విధంగా నైతే విడదీయలేమో సమాజములో ఉండే మనుషులందరూ కూడా కుల,ధనిక, పేద బేధాలను వదిలిపెట్టి సామాజిక సమరసతతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

ఇట్టి కార్యక్రమంలో ప్రియా మిల్క్ ప్రొడక్ట్స్ ఎం.డి ఏన్ .రామ్మోహన్ రావు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు హనుమాన్ల శ్రీనివాస్ రెడ్డి, సి ఏ నిరంజనా చారి, ఎలగందుల సత్యనారాయణ, బూర్ల దక్షిణామూర్తి, సందీప్ జి, గీకురి శ్రీనివాస్ జి, తడగొప్పుల శంకరయ్య జి, తదితరులు పాల్గొన్నారు.










# తెల్లాపూర్ మున్సిపాలిటీలో ముగ్గుల పోటీలు

## ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు అందజేసిన శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**తెల్లాపూర్ వెలుతురు జనవరి 14:** సంక్రాంతి పండుగ సందర్భంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ 6వ వార్డులో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.





## డి డి ఎస్ పాస్తాపూర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన

# 24వ పాత పంటల జాతర

**జహీరాబాద్, 14 జనవరి, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలంలోని జాడిమల్కాపూర్ గ్రామంలో ఆదివారం 24వ పాత పంటల జాతర ప్రారంభం అయింది. ఈ జాతరకు ముఖ్య అతి థులుగా ప్రో. వినోద్ పావురాల, ప్రొఫేసర్ యూనివర్సిటి ఆఫ్ హైద్రాబాద్, శ్రీ మోనిమయ్ సిన్హా, సి.డబ్ల్యూ, యస్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హైద్రాబాద్, ప్రో. అపర్ణ రాయప్రోలు, ప్రొఫేసర్, సోషియాలజీ, యూనివర్సిటీ ఆఫ్





హైద్రాబాద్, శ్రీ జి.వినోద్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి, మొగుడంపల్లి, డా.కంచన్ మలిక్, యునస్కో, చైర్ కమ్యూనిటీ మీడియా, ప్రో, వాసుకి బేలవాడి, డీన్, కమ్యూనికేషన్, యునివర్సిటీ ఆఫ్ హైద్రాబాద్, శ్రీమతి ఎస్. పెంటమ్మ, గ్రామ సర్పంచ్ మరియు శ్రీమతి ప్రియాంక గుండా రెడ్డి, మండల్ పరిషత్ అధ్యక్షురాలు, మొగుడంపల్లి, ఈ జాతర కోఆర్డినేటర్లు శ్రీమతి జనరల్ నర్సమ్మ మరియు శ్రీవినయ్ కుమార్, గ్రామ సూపర్వైజర్ చుక్కమ్మతో పాటు డిడియస్, కెవికె సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘం మెంబర్లు మరియు తదితరులు హాజరైనారు. అలిగెలు, కోలాటం, సంప్రదాయ నృత్యాల నడుమ మహిళా రైతుల విత్తన ప్రతిస్థాపన చేసి, ఎడ్ల బండ్లకు పూజలు చేసి జాతర ఆరంభించారు. ముందుగా డా. వి. రుక్మిణి రావు, డైరెక్టర్, డిడియస్ మాట్లాడుతూ ఈ పాత పంటల జాతరను మనం గత 24 సంవత్సరాల నుండి జరుపుంటున్నాము. పి.వి. సతీష్ గత 40 సంవత్సరాల నుండి ఇక్కడే ఉండి డిడియస్ సంఘం మహిళలకు ఎన్నలేని సేవలు చేసారు. దురదృష్టవశత్తు గత సంవత్సరం మార్చి నెలలో మరణించారు. మనం చేసే పనులను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తిస్తున్నారు. ఈ రోజు బిడకన్నె చంద్రమ్మతో మాట్లాడితే సంఘంలో చేరక ముందు ఒక ఎకరం భూమిలో వ్యవసాయం చేసేదాన్ని ఇప్పుడు 20 ఎకరాల భూమి కొని వ్యవసాయం చేస్తూ మంచి ఆదాయం పొందుతున్నాను అన్నారు. ఇలా ఆదాయం పొంద్ది బాగుపాడినందుకు డిడియస్ సంస్థకు ఎంతో రుణపడి ఉన్నాము అన్నారు. వ్యవసాయ శాఖ మరియు ఇతర ప్రభుత్వం అధికారులు ఈ పాత పంటలు పండించే రైతులకు తోడ్పాటు అందించాలి అన్నారు. మనం 10 మంది సభ్యులు ఉన్న దగ్గర 100 మందిని పెంచుకుంటు మనం చేసే పనులను ముందుకు తీసుకు వెళ్ళాలి. మన భూములను మనం అమ్ముకో వద్దు, మనం వ్యవసాయంలో పంటలు పండించి మన ఆహార కొరతను తీరుకుంటూ, పట్టణవాసులకు కూడా తిండిని అందించే విధంగా ఉండాలి అన్నారు. దీని వల్ల సమాజానికి కూడా మనము మేలు చేసిన వాళ్ళం అవుతాము. 30 సంవత్సరాల క్రితం డిడియస్ స్థాపించినప్పుడు ఈ ప్రాంతంలోని మనుషులకు సరైన తిండి ఉండేది కాదు, బట్టలు కూడా సరిగ్గా ఉండేది కాదు కాని మన సంఘాల ద్వారా పాత పంటలు పండించి ఎంతో మంచి స్థాయిలో, సమాజంలో ఉన్న స్థాయిలో ఉన్నాము అన్నారు. అనంతరం కమ్యూనిటీ మీడియా ట్రాస్ట్ వారు చేసిన 20 ఏండ్ల పాత పంటల పండుగ అనే సినిమా చూపించటం జరిగింది. ఇరవై ఏండ్లుగా ఈ జాతర ఎలా ముందుకు వచ్చింది అనే విషయం పై సినిమాలో వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జీవవైవిధ్య రైతులైన సుమిత్ర బాయి, సిద్ధాపూర్తాండ, శ్రీమతి రాథోడ్ కమిలిబాయి, లచ్చునాయక్ తాండ, శ్రీమతి బాయికట్ట నర్సమ్మ, ఎల్గోయి, మల్లె నర్సమ్మ, శంశల్లాపూర్, నత్తి సుకన్య, పొట పల్లి, యండి. మైబుబ్ బీ, తుంకుంట గ్రామాల రైతులకు అతిథుల చేత సన్మానం చేయడం జరిగింది. మా వ్యవసాయం అన్నింటికి పరిష్కారం అనే విషయం పై హరిత, జీవవైవిధ్య రైతు, జాడిమల్కాపూర్ మాట్లాడుతూ మా ఊరికి సంఘం వచ్చి మూడు సంవత్సరాలు అయింది, 15 మందితో సురువైన ఈ సంఘంలో ఈ రోజు 42 మంది సంఘం సభ్యులు ఉన్నారు. 50 ఎకరాల్లో కలిపి పంటలు పండిస్తూ మా విత్తనాలు మేమే దాచుకుంటున్నాము. అత్తల సంఘం నుండి కోడండ్ల సంఘం వచ్చింది కోడండ్ల సంఘంలో మేము 35 మంది ఉన్నాము. మేము పాత పంటలు పండించి ఆరోగ్యమైన తిండి తింటు ఆరోగ్యంగా ఉన్నాము, ఇతర రైతులుకు కూడా విత్తనాలు ఇస్తునాము అన్నారు. అదే విధంగా మొలిగేరి చంద్రమ్మ, విత్తన సంరక్షకురాలు, బిడకన్నె మాట్లాడుతూ నేను 40 ఏండ్ల నుండి డిడియస్ తో పని చేస్తున్నాను. భర్త చనిపోయి పుట్టెడు దుఖంలో ఉన్న నన్ను సతీష్ సార్ సంఘంలో చేరదీసి విత్తనాల సంరక్షకురాలుగా నిమించారు. నేను 20 దేశాలు తిరిగి వేరే వారి పనులు నేరుకోని వారికి మా పనులు కూడా వారికి చెప్పడం జరిగింది. ఇప్పుడు అన్ని రకాల పంటలు పండించుకోని పది మందికి విత్తనాలు దాచుకునే విధానం గురించి నేర్పుతున్నాను. యస్. పెంటమ్మ, సర్పంచ్ మాట్లాడుతూ డిడియస్ వారు మా ఊరికి రావడం ఎంతో



సంతోషంగా ఉంది, పాత పంటల జాతర మా ఊరిలో ప్రారంభించడం చాలా సంతోషకరం, పాత పంటలు మా ఊరిలోకి తీసుకురావడం వల్ల మా ఊరి వారికి రైతులకు ఎంతో మేలు జరిగింది అన్నారు.

ప్రియాంక గుండారెడ్డి, యం.పి.పి. మొగుడంపల్లి గారు మాట్లాడుతూ మా మండలంలో పాత పంటల ప్రారంభ జాతర నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. చిరుధాన్యాల గురించి సతీష్ సార్ పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకం, ఈ రోజు సతీష్ సార్ మన మధ్యన లేక పోవడం చాలా భాదాకరం, చిరుధాన్యాలు అంతరపంటగా వేసుకోవడం వల్ల భూమి, మనుషుల, పశువుల ఆరోగ్యం బాగుంటుంది అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం మన ఆరోగ్యంతో పాటు, పర్యావరణాన్ని కూడా కాపాడినవారిమౌతాము అన్నారు. సలోమి, శాస్త్రవేత్త మాట్లాడుతూ మొదటి జాతర నుండి ఈ రోజు వరకు అంతే ఉత్సాహంతో జరుపుతున్నారు, 1995లో మొదటి సారి పాత పంటల గురించి మాట్లాడినప్పుడు అందరు నవ్వుకున్నారు. చిరుధాన్యాల మీద గత సంవత్సరం పలు ప్రాంతాల్లో విధ్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. జి. వినోద్ కుమార్, మండల్ వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మన మండలంలో కంది పంట 18 వేయిల ఎకరాల్లో ఉంది, ఇది కూడా తక్కువ వర్షాపాతంతో పండుతుంది. అలాగే చిరుధాన్యాలు కూడా పండిస్తున్నారు. మేము కూడా ఈ సంవత్సరం నుండి రైతులకు పాత పంటలు వేసి జీవవైవిధ్యాన్ని కాపాడాలని ప్రోత్సహిస్తాము అన్నారు. మనిమయ్ సిన్హా, సి.డబ్ల్యూ.యస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ 24వ పాత పంటల జరుపుకుంటున్నారు అని తెలిసింది, మన దేశంలో ప్రధాన పండగలుగా సంక్రాంతి, హెూలీ పండగలు జరుపుకుంటారు, సంక్రాంతికి పంటలు అన్ని మన ఇంటికి వస్తాయి, ఈ సమయంలో పాత పంటల జాతర జరుపుకోవడం చాలా సంతోషకరం. ఈ పాత పంటలల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి, చిరుధాన్యాలు చాలా చోట్ల సూపర్ మార్కెట్లో, మాల్స్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నారు, మీరు ఎక్కువగా ఉత్పత్తి చేసి అందరికి తక్కువ ధరలో అందుబాటులోకి వచ్చే విధంగా చేయాలి అన్నారు, గర్భిణి మహిళలకు చిరుధాన్యాలు మంచి పోషకాలను అందిస్తాయి. డా. కంచన్ మాలిక్, UNESCO, చైర్ కమ్యూనిటీ మీడియా మాట్లాడుతూ ఈ జీవవైధ్య జాతర్ల వల్ల పంటలు మరియు మహిళల వైవిధ్యం కనిపిస్తుంది, డిడియస్ వారి వంటల పుస్తకం ద్వార చిరుధాన్యాల వంటకాలు చేసుకుంటున్నాము, డిడియస్ వారి కెఫే ఎధ్నిక్కు హైద్రాబాద్లో కూడా ప్రారంభిస్తే బాగుంటుంది అన్నారు. ప్రో. అపర్ణ రాయప్రోలు, ప్రొఫెసర్, సోషియాలజీ, యూనివర్సిటీ ఆఫ్ హైద్రాబాద్ మాట్లాడుతూ డిడియస్ సంఘాలు అత్త దగ్గరి నుండి కోడండ్లకు వెళ్తుంది. డిడియస్ వారి సలహాతో మేము గోధుమలు మానేసి యవ్వలు తింటున్నాము, చిరుధాన్యాలు అన్ని వంటకాల్లో బాగం అయినాయి అన్నారు. ప్రో. వాసుకి బేలవాడి, డీన్ కమ్యూనికేషన్, యూనివర్సిటీ ఆఫ్ హైద్రాబాద్ గారు మాట్లాడుతూ ఒకరికి సహాయం చేసి ఇంకా ముగ్గురికి సహాయం చేయాలి అంటారు. కాని మనం వేయి మంది పాత పంటలు పండించే వారికి లక్ష మందికి పాత పంటలు పండించమని చెప్పాలి అన్నారు. ఈ రోజు సంఘంలో ఆరుగురికి మాత్రమే సన్మానం జరిగింది, కాని వచ్చే సంవత్సరం జాతరల్లో ఊరి మొత్తానికి సన్మానం జరగాలి అన్నారు. పాత పంటలు పండించేది మరియు చెప్పేది మన హక్కు అని అన్నారు. ప్రో. వినోద్ పావురాల, ప్రొఫెసర్, యూనివర్సిటీ ఆఫ్ హైద్రాబాద్ మాట్లాడుతూ డిడియస్ వారు గత 30-40 సంవత్సరాల నుండి పాత పంటల గురించి ప్రజలకు అవగాన కల్పిస్తున్నారు. కాని ప్రపంచం 2023 సంవత్సరంలో గుర్తించి అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. డిడియస్ మహిళా సంఘాలకు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. డిడియస్ కమ్యూనిటీ రేడియో దేశంలోనే మొట్టమొదటిది. డిడియస్ మహిళలు సియంటి ద్వారా పలు వీడియో డాక్యూమెంటేషన్ మరియు చిన్న సినిమాలు వ్యవసాయం పైన చేస్తున్నారు అన్నారు.

## అంధకారంలో కస్తూర్బా గాంధీ కళాశాల

# సమస్యలు తీర్చాలి!

తెలంగాణ రాష్ట్రం వస్తే విద్యా విధానాన్ని సంపూర్ణంగా మార్చుతారని ఎంతో ఆశగా ప్రజలు చూశారు. కానీ, అది జరగలేదు. దాదాపు పది సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ పాలనలో విద్యా విధానంపై కన్నెత్తి చూడలేదు. గత ప్రభుత్వం బీఆర్ఎస్ కేజీ టు పీజీ అని తమ మేనిఫెస్టోలో పెట్టి విద్యా విధానంపై సరైన మార్గంలో నడిపించకుండా ఇచ్చిన వాగ్దానం నెరవేత్తకుండా ప్రజల చెవిలో పూలు పెడుతు వచ్చారు. అందుకే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినాటికీ దాదాపు 4 వేల పాఠశాల ఉండేటివి. 2014 నాటికి ఉపాధ్యాయుల కొరత కూడా పెద్దగా ఉండేది కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర వార్షిక బడ్జెట్ దాదాపు 12 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించారు. కానీ 2014 తర్వాత రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాఠశాలలను మూసివేసిన ఘనత గత సర్కారుకు దక్కింది. 2014 కు ముందు నాలుగింట మూడో వంతు విద్యార్థులు (75% శాతం) పాఠశాలలో విద్యాను చదివేవారు.



కానీ 2023 నాటికి ప్రభుత్వంగా పాఠశాలలకు కేవలం 50 శాతం మాత్రమే ప్రభుత్వం రంగ పాఠశాలలో పరిమిత మయ్యారు. దీనితో పాటు ఉపాధ్యాయుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిపోయింది.

క్లిష్టమైన ప్రాంతాల్లో ప్రముఖంగా గల వర్గాల కోసం అంటే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ వర్గాల బాలికల కొరకు ప్రాథమికొన్నత స్థాయిలో వసతి పాఠశాలకు ఆగస్టు 2004న భారత ప్రభుత్వం చే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల(కే.జీ.బీ.వీ.) పథకం ప్రారంభించబడింది. సర్వ శిక్ష అభియాన్ (ఎస్.ఎస్.సి.) ఎలిమెంటరీ స్థాయిలో బాలికల విద్య కొరకు జాతీయ కార్యక్రమం (N.P.E.G.E.L.) (ఎన్.పి.ఇ.జి.ఇ.ఎల్,) మహిళా సమాఖ్యతో మొదటి రెండు సంవత్సరాలు సామరస్యంతో ఉంటూ ప్రత్యేక విభాగంగా కలిసిపోయింది. జాతీయ సగటు 2001 జనాభా లెక్కల ప్రకారం (46.13% శాతం) కన్నా తక్కువ గల గ్రామీణ మహిళ అక్షరాస్యత గల విద్యాపరంగా వెనుకబడిన బ్లాకులు. జాతీయ స్త్రీ పురుష అక్షరాస్యత. వ్యత్యాసం కన్నా( 2001 జనాభా లెక్కల ప్రకారం) ఎక్కువగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల పథకం 2004 నుండి అమలులో ఉంది. ఈ బ్లాకుల్లో నెల కొల్పిన పాఠశా లు మహిళా అక్షరాస్యత తక్కువ గల గిరిజన జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలు. బడికి రాని అధిక సంఖ్యలో బాలికలు గల ప్రాంతం. మహిళల అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్న ఆడపిల్లలు అధికంగా ఉండే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అధిక జనాభా గల ప్రాంతాలు మహిళా అక్షరాస్యత తక్కువ గల పాఠశాలల్ని నెలకొల్పలేని ప్రాంతాల్లో మరియు పెద్ద సంఖ్యలో చెల్లాచెదురు గల చిన్నచిన్న ఆవాసాలు ఏప్రిల్ ఒకటి 2008 నుండి అర్హత గల బ్లాకులలో వర్తించబడే సవరించిన పరిణామాలు ఈ పథకంలోని అంశాలు ఉన్నాయి. విద్యాపరంగా వెనుకబడిన ప్రాంతాల్లో పాఠశాల లకు వెళ్లలేని పేద విద్యార్థినులను బడి బాట పట్టించా లన్న లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం కాంగ్రెస్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు(కేజీబీవీ) ఏర్పాటు చేశారు. మహిళా అక్షరాస్యత తక్కువగా ఉన్న గిరిజన ప్రాంతాలు, బడి బయట అధిక సంఖ్యలో బాలికలు గల ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ పాఠశాల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వీరి సమస్యలను పరి ష్కరించడంలో ప్రభుత్వం ఉదాసీనత ప్రదర్శిస్తోంది.

(తెలంగాణ రాష్ట్రంలో కేజీబీవీలు 475 స్కూలు కలవు స్కూలను అప్డేట్ చేస్తూ 195 కాలేజీలుగా గుర్తించారు. ఈ కాలేజీల్లో ఎంతో మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పనిభారంతో సతమతమవుతున్నారు. వీరికి ఇచ్చే వేతనం కూడా తక్కువే. సిబ్బందికి కనీస వేతనాలు లేవు. ఉద్యోగ భద్రత లేదు. కేజీబీవీలు ప్రారంభమై దాదాపు పదేళ్ళవుతున్నా వీరి సర్వీస్ ఇప్పటికీ రెగ్యులర్ కాలేదు. కాంట్రాక్ట్ విధానం కిందే వీరు కొనసాగుతున్నారు. ఈ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు (సీఆర్టీ) స్పెషల్ ఆఫీసర్లకు. పిజిసిఆర్టి. ఏఎన్ఎం. పిఈటి. క్రాఫ్ట్ . కంప్యూటర్లు ఆపరేటర్స్. అకౌంటెంటుకు వంట మనిషి.. అసిస్టెంట్ కు%ా% వాచ్మెన్ కు గానీ ఇతర లేబర్ . సరైన జీతాలు లేకుండా తాస్కారం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం. సమాన పనికి సమాన వేతనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు వెంటనే సుప్రీంకోర్టు గైడ్లైన్స్ను అమలు చేసి వారికి సరైన న్యాయం చేసి వారిని ఆదుకోవాలని కోరుకుందాం.

ఇక తమ ఉద్యోగం ఉంటుందో ఊడుతుందోనని నిత్యం భయప డుతూ కేజీబీవీ టీచర్లు పనిచేయాల్సి వస్తోంది. పదో తరగతి, ఇంటర్ ఫలితాలను బట్టి వీరి కొనసాగింపు ఉంటుంది. ఫలి తాలు బాగుంటే మరుసటి సంవత్సరానికి రెన్యువల్ ఉంటుంది. లేకుంటే ఉద్వాసనే. బోధనేతర సిబ్బంది వేతనాలు మరీ తక్కువ, కేజీబీవీలు తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 475, కాలేజీలు సుమారు 195, టీచర్లు 5160 సుమారు, నాన్ టీచింగ్ స్టాఫ్ దాదాపు 2,150 మంది ఉన్నారు.

ఈ విద్యాలయాల్లో పనిచేస్తున్న వంటవారికి (కుక్లు) నెలకు రూ.7,500 వాచ్మెన్, స్వీపర్లకు కూడా దాదాపు అంతే ఇస్తున్నారు. పీజీ సీఆర్టీ, సీఈటీ, కంప్యూటర్ టీచర్లకు వేతనాలు తక్కువ, వోకేషనల్ టీచర్లకైతే నెలకు రూ.6 వేలు చెల్లిస్తున్నారు. స్వీపర్లకు ఇచ్చే జీతం కన్నా తక్కువ. ప్రభుత్వ పాఠశాల్లోని మహిళా ఉపాధ్యాయులకు వర్తించే ఏ సెలవులూ కేజీ బీవీ మహిళా ఉపాధ్యాయులకు వర్తింప చేయడం లేదు. ఏ రోజు సెలవు వాడుకున్నా ఆ రోజు వేతనం ఉండదు. కేజీబీవీ పాఠశాలల్లో పని చేస్తున్న సిబ్బంది అందరూ మహిళలే. అయినా ఉపాధ్యాయులకు పిఎఫ్ గాని ఈఎస్ఐ గాని వీరికి ప్రభుత్వ పరంగా వచ్చే వసతులు కూడా లేకపోవడం శోయనీయం. బిఆర్ఎస్ గత ప్రభుత్వం సరైన టైంలో జీతాలు ఇవ్వక పోవడం శోయనీయం. కనీసం కొత్త ప్రభుత్వం సంక్రాంతి పర్వదినానైనా పట్టించుకోవాలని ఆశిద్దాం.



**- మన్నారం నాగరాజు**
**తెలంగాణ లోక్సత్తా పార్టీ**
**రాష్ట్ర అధ్యక్షుడు**



# కాంగ్రెస్‌ను కూల్చేందుకు కేసీఆర్ కుట్ర

- ఎంపీ ఎన్నికల తరువాత ఎప్పుడైనా కూలే ప్రమాదం
- కాంగ్రెస్‌లో కేసీఆర్ కోవర్టులున్నారు
- గత ఎన్నికల్లోనూ వాళ్లకు పెద్ద ఎత్తున నిధులిచ్చారు
- బీఆర్ఎస్ కూల్చే పార్టీ బీజేపీ నిర్మించే పార్టీ
- భద్రాద్రికి తలంబ్రాలు తీసుకురాలేనోళ్లు బీజేపీపై విమర్శలా?
- బీఆర్ఎస్ జాతీయ పార్టీ అయితే ఇతర రాష్ట్రాల్లో ఎందుకు పోటీ చేయడం లేదు?
- తెలంగాణలోనే ఆ పార్టీకి అభ్యర్థులే దిక్కులేరు
- గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో ఉండాల్సింది మోదీ సర్కారే
- ఎక్కువ మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తేనే తెలంగాణకు అధిక నిధులొస్తాయ్
- రాష్ట్రం కోసం కాంగ్రెస్ సర్కార్ కు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- బీజేపీలో చేరిన పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు

**కరీంనగర్ జిల్లా వెలుతురు జనవరి 14:** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కేసీఆర్ పెద్ద ఎత్తున కుట్ర చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. కాంగ్రెస్ లో కేసీఆర్ కు కోవర్టులున్నారని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పెద్ద ఎత్తున నిధులు ఇచ్చారని ఆరోపించారు. ఆదివారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో మానకొండూరు నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంజయ్ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు. సంక్రాంతి పండుగ తెలుగు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, కనుమ పండగ మీ ఇంట సుఖ సంతోషాలను, సిరిసంపదలను నింపాలని అమ్మవారిని వేడుకుంటున్నానని తెలిపారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సంజయ్ బదులిచ్చారు. అందులోని ముఖ్యాంశాలు..

### కేటీఆర్ వ్యాఖ్యలపై...

యాదాద్రి అక్షింతలు పంచితే అధికారంలోకి వచ్చేవాళ్లమని కేటీఆర్ అంటున్నడు.. పంచొద్దని ఎవరు వద్దన్నరు? ఎవరైనా పంచకుండా ఆయనను ఆపారా? అయినా బీఆర్ఎస్ నేతలు కూల్చేటోళ్లు. అధికారంలో ఉన్నన్నాళ్లు కూల్చినోళ్లే కానీ మేం నిర్మించేటోళ్లం.. భద్రాద్రి రామాలయానికి తలంబ్రాలు కూడా తీసుకురానోడు. ఎములాడ రాజన్నకు, కొండగట్టుకు, ధర్మపురి ఆలయాలకు డబ్బులు ఇస్తానని మోసం చేసినోడు కేసీఆర్.. మీకు బీజేపీని గురించి, హిందువుల గురించి మాట్లాడే అర్హతే లేదు.

ప్రజలు కేసీఆర్‌ను మర్చిపోయారు. బయటకు వస్తే పట్టించుకునేదెవరు? ఆయన లోపల ఉన్నా.. బయట ఉన్నా తేడా ఏముంది? బీఆర్ఎస్ జాతీయ పార్టీనా? ప్రాంతీయ పార్టీనా? స్పష్టత లేదు.. జాతీయ పార్టీ అన్నోళ్లు... ఏ రాష్ట్రంలో ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నారో సమాధానం చెప్పాలి. తెలంగాణలోనే క్యాండిడేట్లకు దిక్కులేదు.. ఇగ దేశంలో యాడ దొరుకుతరు?

### కాంగ్రెస్ చేస్తున్న అప్పులపై..

ప్రజలకు నేను చేసే విజ్ఞప్తి ఒక్కటే... గల్లీలో ఎవరైనా అధికారంలో ఉండనీయండి.. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో ఉండాల్సింది మోదీనేని ప్రజలంతా భావిస్తున్నారు. రాష్ట్రానికి అప్పులు రావాలన్నా, అధిక నిధులు కావాలన్నా బీజేపీతోనే సాధ్యం. బీజేపీ ఎంపీలను గెలిపిస్తే మోదీగారి ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి నిధులు తీసుకొస్తాం. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు ఓట్లేస్తే అదనపు నిధుల సంగతి దేవుడెరుగు.. కొత్త అప్పులు పుట్టే పరిస్థితి కూడా లేదనే విషయాన్ని ప్రజలు అర్ధం చేసుకోవాలి...



### బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనపై...

బీఆర్ఎస్ పార్టీ యాడుంది? ఆ పార్టీ గుర్తుపై ఎంపీలుగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారా? ఆ పార్టీ నుండి పోటీ చేయబోయే 17 మంది అభ్యర్థుల జాబితాను వెంటనే ప్రకటించే దమ్ముందా? ఎంపీ ఎన్నికలకు బీజేపీ పూర్తిగా సన్నద్ధమైంది.

### కాంగ్రెస్ ప్రభుత్వ మనుగడపై...

కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి కేసీఆర్ స్కెచ్ వేస్తున్నడు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కేసీఆర్‌తో టచ్ లో ఉన్నారు. కాంగ్రెస్‌లో కేసీఆర్ కోవర్టులున్నారు. వాళ్లతో బేరసారాలు చేస్తున్నరు. గత ఎన్నికల్లో వాళ్లకు పెద్ద ఎత్తున పైసలిచ్చిండు.. మందికి పుట్టినోళ్లు కూడా తన పిల్లలే అనుకునే బాపతు. కేసీఆర్ కుట్రలు, కుతంత్రాలవల్ల పార్లమెంట్ ఎన్నికల తరువాత ఏదైనా జరగొచ్చు... ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసి ఆ బదనాంను బీజేపీపైకి నెట్టివేసినా ఆశ్చర్యం లేదు...

### బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేననే ప్రచారంపై

బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్నది కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. చాలా మంది కాంగ్రెస్ నేతలను చూస్తే జాలేస్తుంది. వాళ్ల ప్రభుత్వాన్ని కూల్చేందుకు కేసీఆర్ కుట్రలు చేస్తుంటే గమనించడం లేదు.. రాష్ట్ర ప్రజల బతుకులను సర్వనాశనం చేసిన బీఆర్ఎస్‌ను పూర్తిగా బొంద పెట్టేదాకా విశ్రమించబోం. ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాం..

### రైతు బంధు నిధులు విడుదల చేయకపోవడంపై...

రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరాలంటే... కేంద్రంలో బీజేపీ ఎంపీలు ఎక్కువగా గెలవాలి. రాష్ట్రంలో అప్పులెలా తీరుస్తారు? రైతు బంధు అందక 48 లక్షల మంది రైతులు అల్లాడుతున్నరు. కేంద్ర సాయం లేకుంటే వాటినెలా తీరుస్తారు? రాష్ట్రానికి అప్పులు రావాలన్నా, అధిక నిధులు రావాలన్నా మోదీ ప్రభుత్వంతోనే సాధ్యం... రాహుల్ ప్రాపకం కోసమో, అధిష్టానం ఒత్తిడి తోనే బీజేపీపై విమర్శలు చేస్తే అది రాష్ట్రానికే నష్టమనే వాస్తవాన్ని గమనించాలి. రాష్ట్రంలోని కాంగ్రెస్, బీజేపీ నేతలు కలిసి పనిచేస్తే తెలంగాణకు అత్యధిక నిధులు తీసుకొచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే మోదీగారు ఎన్నికల వరకే రాజకీయాలు చేస్తారు.. ఎన్నికల తరువాత రాష్ట్రాల అభివృద్ధికే అత్యధిక ప్రాధాన్యతనిస్తారు..

కేసీఆర్ కుట్రలను డేగ కన్నుతో గమనించి జాగ్రత్త పడాలని కాంగ్రెస్ నేతలకు సూచిస్తున్నా బీజేపీ ఆ కుట్ర రాజకీయాల జోలికి వెళ్లదు. ప్రజాస్వామ్య పరిరక్షణలో మా పార్టీ ముందుంటుంది.

అయోధ్య రామమందిరం పూర్తికాకముందే పున: ప్రతిష్ట చేస్తున్నారనే ఆరోపణలపై సాధు సంతువులు సూచించిన మంచి ముహూర్తం ప్రకారమే గ్రుహ ప్రవేశం చేస్తారే తప్ప దీనిపై రాజకీయాలు చేయడం సరికాదు. అయోధ్య రామ మందిరం రాజకీయాలకు అతీతంగా జరిగే కార్యక్రమం. ప్రపంచమంతా ఎదురు చూస్తోంది. దీనిపై రగడ ఎందుకు? అసలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రామ మందిర నిర్మాణానికి అనుకూలమా? వ్యతిరేకమా? సమాధానం చెప్పాలి... ఒకనాడు కాంగ్రెసోళ్లు అయోధ్యలోనే రాముడు పుట్టారన దానికి ఆధారాలేమిటని ఎద్దేవా చేశారు.. వాళ్లను నేను అడిగేదొక్కటే.. మీరు మీ అమ్మ కడుపులోనే పుట్టరనడానికి ఆధారాలేమిటి?... అక్కడున్న డాక్టర్లు, నర్సులు చెబితేనే కదా మీకు తెలిసింది...

సుప్రీంకోర్టు తీర్పు వెలువడగానే ఈ దేశంలో విధ్వంసం జరగాలని కోరుకుంటున్న పార్టీ కాంగ్రెస్. కానీ దేశ ప్రజలు ప్రశాతంగా ఉంటూ కోర్టు తీర్పును స్వాగతించే సరికి జీర్ణించుకోలేక అడ్డగోలుగా మాట్లాడుతున్నారు.. దయచేసి ఇక్కడున్న ప్రభుత్వం గత బీఆర్ఎస్ మాదిరిగా కేంద్రాన్ని తిట్టడానికి పరిమితమై సమయాన్ని వృధా చేయెద్దు.. అందరం కలిసి కేంద్రాన్ని ఒప్పించి అధిక నిధులు తీసుకొద్దామని కోరుకుంటున్నా..

# శ్రీధర్ ప్లాజాలో కొలువుదీరిన బొమ్మలు

**హైదరాబాద్ వెలుతురు జనవరి 14:** మకర సంక్రాంతి పండుగ అనగానే బొమ్మల కొలువులు గొబ్బెమ్మలు రేగి పండ్లు గాలిపటాలు ఇవన్నీ పిల్లలకి పెద్దలకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి ఆదివారం రోజున భోగి పండుగ సందర్భంగా శ్రీధర్ ప్లాజా అపార్ట్మెంట్లో ప్రముఖ కవి విమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి గారి ఇంట్లో అంగరంగ వైభవంగా బొమ్మల కొలువులు అలంకరించారు ఈ బొమ్మల కొలువులు చూడడానికి నల్లకుంట చుట్టుపక్కల ప్రజలందరూ చూసి ఎంతో ఆనందాన్ని వ్యక్తం పరిచారు కోనసీమ ప్రాంతంలో పందెం కోళ్ళు ఎక్కువగా కనిపిస్తాయి ఎద్దుల బండ్లు గిరిక పోటీలు బండ పోటీలు గ్రామీణ ప్రాంతంలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి హైదరాబాద్ మహానగరంలో పురాతనమైన ఆచారం కాబట్టి కొందరి ఇండ్లలో మాత్రమే ఇండ్లలో బొమ్మలు కొలువు పెట్టి పిల్లలందరికీ పెద్దవాళ్ల చేత పిల్లల నెత్తిమీద రేగుపండ్లతో ఆశీర్వదిస్తారు ఈ సాంప్రదాయం ఏ పండుగకు ఉండదు కేవలం ఒక మకర సంక్రాంతి పండక్కి ఉంటుంది రామకృష్ణ చంద్రమౌళి గారు మాట్లాడుతూ ఈ బొమ్మల కొలువు మా నాన్నగారి సాంప్రదాయం పడిపోకుండా ఇదిమూడు రోజుల వరకు ఉంటుంది ఈ బొమ్మల కొలువు చూడడానికి ఎంతోమంది వచ్చి పోతుంటారు యాజమాన్యాన్ని అభినందించి వెళ్తారు ఈ బొమ్మల కొలువు యజమానురాలు గిరిజారాణి వచ్చిపోయే ప్రజలకు ప్రసాదాలు పంచి పెడతారు శ్రీధర్ ప్లాజా అపార్ట్మెంట్ అందరూ బొమ్మల కొలను చూసి ఆనంద వ్యక్తం చేశారు.





# పూర్వ విద్యార్థుల కబడ్డీ సమ్మేళనం

**ఆదిభట్ల వెలుతురు జనవరి 14:** కొంగర రావిరాల్ ZPHS 1998 టూ 1999 బ్యాచ్ శక్తి టీం నిర్వహించినటువంటి కబడ్డీ పోటీల నిర్వహణలో భాగంగా సూపర్ సీనియర్ లీగ్ కబడ్డీ పోటీలలో జల్సా టీం 1988 టూ 1989 ద్వితీయ బహుమతి గెలుపొందడం జరిగింది కబడ్డీ పోటీలో గెలుపొందిన శుభ సందర్భంగా బత్తుల రమేష్ గారు క్లాస్మెంట్లకు 94 వేల రూపాయలు నగదు బహుమతిగా ప్రకటించడం జరిగినది బత్తుల రమేష్ గారికి 1988-89 బ్యాచ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము



# తెలుగు లోగిళ్లలో రంగవల్లులు

## ఆనందాల వేదిక మన సంక్రాంతి

**హైదరాబాద్, (వెలుతురు):** సంక్రాంతి ఆనందం విరిసినట్లే.. అందరి జీవితాల్లోనూ ఆనందాలు విరియాలి.. అందుకనే సంక్రాంతి సాక్షిగా మన జీవితాల్లోనూ మార్పు రావాలి. మన ఆచారాలు.. సంప్రదాయాల కలబోతే సంక్రాంతి. దీని ప్రత్యేకతలెన్నో. మనిషి ధర్మకర్తగా ఉంటూ ప్రకృతి సహకారాన్ని అందిపుచ్చు కుటూ తన సహకారాన్ని ప్రకృతికి అందిస్తూ ఉంటే జీవకోటి జీవితం సాఫీగా సాగుతుంది. రైతన్నల తొలి పంట ఇంటికి చేరేది ఇప్పుడే. అలాంటి వేళ మనమంతా పరివర్తన తీసుకొచ్చేలా ముందుకు సాగాల్సిన అవసరం ఇది. వాకిట్లో అందమైన రంగవల్లికలు.. ఆకాశంలో విహరించే గాలి పటాలు.. వంటింట్లో ఘుమఘుమ వాసన ఇచ్చే సంప్రదాయ వంటకాలు.. మరెన్నో ఆనందాల వేదిక ఈ సంక్రాంతి. భోగి మంటలు మాదిరిగా అంతా స్వచ్ఛంగా మారాలి. సంక్రాంతి.. ఆరుగాలం శ్రమించి రైతులు సాగు చేసిన తొలి పంట వచ్చేకాలం. ఆ రోజున అంతా సంబరాల్లో మునుగుతారు. సంప్రదాయ పిండివంటకాలు, పూర్వీకులు నూతన వస్త్రాల సమర్పణ. దీని వెనక కుటుంబ యాజమాని కష్టం, శ్రమ ఎంతో దాగి ఉంటుందన్నది జగమెరిగిన సత్యం. అంతా కష్టిస్తేగానే సంక్రాంతికి వచ్చేసరికి ఆ ఇంట్లో సరదా. ఇందులో ఎలాంటి లోపం తలెత్తినా.. ఆ ఇంటా సరదాలు దూరం అవుతాయి. అయితే ఆరాధన మరచిపోయి ప్రకృతికి విఘాతం కలిగిస్తూ తన అస్తిత్వాన్ని మరచిపోయిన నేటి మానవుడు, తన ముప్పును తానే కొని తెచ్చుకుంటున్నాడు. తానెందుకు వచ్చాడో, ఎక్కడి నుంచి వచ్చాడోనన్న స్పృహను కోల్పోయి వ్యవహరిస్తూ ప్రకృతి వినాశనానికి హేతువుగా మారుతున్నాడు. సంక్రాంతి పర్వదినంలో కనుమ చివరి పండగ. శ్రమశక్తికి తన వంతు శక్తిని అందించేవి పశువులే. ఎంత శ్రమనైనా ఇట్టే యాజమానితో కలిసి ముందుకు సాగుతాయి. తన వంతు సాయాన్ని అందిస్తాయి. రైతు తనకు సాయపడే పశువులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి వాటి రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తాడు.



# సంక్రాంతి అంటే సరదాలే..

## కోడి పండదాల కోసం భారీగా ఏర్పాట్లు

## పోలీసు హెచ్చరికలు బేఖాతరు

**విజయవాడ,జనవరి14(వెలుతురు):** సంక్రాంతి సంప్రదాయం ముసుగులో కోడి పందాలే పండగగా భావిస్తున్నారు. పందెంరాయుళ్లు ఇప్పటికే వందల సంఖ్యలో మేలు జాతి కోడి పుంజులు, రూ.లక్షల నగదు సిద్ధం చేసుకుని బరిలోకి దిగటానికి ఉవ్విళ్లూరుతున్నారు. పందేల కోసం వస్తున్న వారికి సకల సౌకర్యాలతో ఏర్పాట్లు చేశారు. సంక్రాంతి వస్తుందంటే పందెంరాయుళ్ల సందడి అంతా, ఇంతా కాదు. నాలుగైదు రోజులపాటు వీరంతా పూర్తిగా పందేల్లో మునిగి తేలుతుంటారు. ఇప్పటికే కోడి పుంజలను తీసుకుని ఖరీదైన కార్లలో ఉభయగోదావరి జిల్లాలకు తరలివెళ్లారు. రూ.10 వేల నుంచి రూ.2 లక్షల వరకు పందేల లెక్కన ఆయా మూడ్రోజుల్లో రూ.5 కోట్ల మేర చేతులు మారనున్నట్లు అంచనా. రాత్రిళ్లూ వీటి నిర్వహణకు ఫ్లడ్‌లైట్లను అమర్చుతున్నారు. పందేలను తిలకించటానికి బాపట్ల, రేపల్లె, పొన్నూరు, ప్రత్తిపాడు, తెనాలి, వేమూరు నియోజకవర్గాలతోపాటు కృష్ణా జిల్లా అవనిగడ్డ, మచిలీపట్నం, ప్రకాశం జిల్లా చీరాల నియోజక వర్గాల నుంచి వేల సంఖ్యలో ప్రజలు తరలిరానున్నారు. బాపట్ల పట్టణంతోపాటు, బాపట్ల, కర్లపాలెం, పిట్టలవారిపాలెం మండల గ్రామాలకు చెందిన పదుల సంఖ్యలో పందెంరాయుళ్లు భీమవరం, పాలకొల్లు, నరసాపురం, భీమడోలు, నల్లజర్ల, దేవరపల్లి ప్రాంతాలకు స్నేహితులతో కలిసి వెళ్లారు. వీరి కోసం ఆ ప్రాంతంలో ప్రత్యేక బస, భోజన ఏర్పాట్లు చేశారు. వాటిలో రూ.లక్షలు పోగొట్టుకుంటున్నా ఆడటం మాత్రం ఆగటం లేదు. పోలీసులు ఎంతగా నిఘా పెట్టినా స్థానికంగా రహస్య ప్రాంతాల్లో పందేలు నిర్వహిస్తున్నారు. పోలీసులు చిన్న, చిన్న వాటిని మాత్రమే అడ్డుకోగలుగు తున్నారన్న విమర్శలున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిబంధనలకు విరుద్ధంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా పందేలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడి పందేలపై మళ్లీ అదే సస్పెన్స్. జరుగుతాయా..! లేదా? అని. కోర్టుల ఆదేశాలు.. పోలీసుల హడావుడి... మైకుల్లో ప్రచారాలు, కత్తులు, పుంజుల స్వాధీనం, బరుల ధ్వంసం, నిర్వాహకుల అరెస్టులు అన్నీ సాగిపోతున్నాయి.పండగ మూడు రోజులూ పందేలు జరుగుతాయి. మీరొచ్చేయండి.. అంటూసందేశాలు. ఇందుకు తగినట్టుగా పందేల బరులూ సిద్ధమైపోతున్నాయి. నిర్వాహకులు కోళ్లు, కత్తులు సిద్ధం చేసుకుంటున్నారు. ఓచోట పోలీసులు బరిని ధ్వంసం చేస్తే.. మరోచోట బరులు ఏర్పాటు చేస్తున్నారు. వీఐపీ గేలరీలు, పేకాటకు ఫ్లడ్‌లైట్లు, భారీగా మద్యం దుకాణాలు అన్ని ఏర్పాట్లూ చకచకా సాగిపోతున్నాయి. వారం రోజులుగా అనేక ప్రాంతాల్లోని పందెం బరులను పోలీసులు తొలగించారు. పోలీసులు ఓవైపు తొలగిస్తూ ఉంటే.. నిర్వాహకులు మరో ప్రాంతంలో బరులను ఏర్పాటు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత గత ఏడాది అధికార, ప్రతిపక్ష పార్టీలు పోటా పోటీగా పందేలు నిర్వహించారు. ఈసారి కొంత సస్పెన్స్ కొనసాగుతున్నా.. చివరికి అంతా సజావుగా సాగుతుందని అంటున్నారు. కాగా, భీమవరంలో కోడి పందేలు చూసేందుకు ఏటా స్నేహితులు, బంధువుల కుటుంబ సభ్యులతోపాటు సుమారు రెండు లక్షల మంది టూరిస్టులు వచ్చేవారు. ఈసారి ఆస్థాయిలో వచ్చే అవకాశం లేదని భీమవరం ప్రాంత హోటల్ యజమానులు చెబుతున్నారు. తూర్పు గోదావరి జిల్లా కోనసీమలో 20కిపైగా పెద్ద బరులు, వందకుపైగా చిన్న బరులు సిద్ధం చేస్తున్నారు. పెద్ద ఎత్తున జరిగే పందేలను తిలకించేందుకు పందెపురాయుళ్లు కోనసీమకు క్యూ కడుతున్నారు. కృష్ణా జిల్లాలో కోడి పందేలకు ఎలాంటి అనుమతులు లేవని పోలీసులు ఆంక్షలు విధించినప్పటికీ భారీస్థాయిలో బరులు సిద్ధమయ్యాయి. విజయవాడ చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలతోపాటు గుడివాడ, గన్నవరం, పెనమలూరు, బంటుమిల్లి, కైకలూరు, నందిగామ, జగ్గయ్యపేట, నూజివీడు ప్రాంతాల్లో బరులను ఏర్పాటు చేశారు. పందెం రాయుళ్లకు ఫోన్లు చేసి పిలుస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని తోటల్లో నిర్వాహకులు రహస్యంగా బరులు తయారు చేస్తున్నారు. విజయవాడ చుట్టుపక్కల కోడిపుంజులకు కట్టే కత్తులను భారీగా తయారు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఇప్పటికే బెట్టింగ్ బాబులు విజయవాడ చేరుకుని హోటళ్లలో మకాం వేశారు.



### కోడి పందాలకు వందల ఏళ్ల చరిత్ర

మనదేశంలోనూ అనాదిగా కోడిపందేలు జరుగుతూనే ఉన్నాయి. పల్నాటి యుద్ధంలోనూ దీని ప్రస్తావన ఉంది. మధ్య యుగాల నాడు ఈ కోడి పందేలు చూస్తూ ఆనందించడమే కాదు... గెలుపోటములపై పందేలు కాసేవారు. చివరకు రాజ్యాలు కూడా ఫణంగా పెట్టేవారు. అయితే ఇప్పుడు రాజ్యాలు లేకపోయినా.. కోడిపందేలపై బెట్టింగుల జోరు ఓ రేంజ్‌లో జరుగుతుంది. ఆనాటి ఆచారమే నేటి వరకూ కొనసాగుతోంది.కోడి పందాల చరిత్రకు వందల ఏళ్ల చరిత్ర ఉంది.ఆరువేల సంవత్సరాల క్రితం నుంచే అనేక దేశాల్లో ఈ క్రీడ ఉండేదని చెప్పేందుకు చారిత్రక ఆనవాళ్లున్నాయి. 1646లో జార్జి విల్సన్ అనే రచయిత కాక్ ఆఫ్ ది గేమ్ అనే పుస్తకంలో కోడి పందేల గురించి ప్రస్తావించారు. అమెరికా, జపాన్, ఇరాన్, ఇండోనేషియా, బ్రెజిల్, పెరు, ఫిలపైన్స్, మెక్సికో, ఫ్రాన్స్, క్యూబా, పాకిస్తాన్ మొదలైన దేశాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ కోడి పందేలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

అందుకే కోడి పందాలకు గోదావరి జిల్లాల్లో క్రేజ్ ఏర్పడింది. మరోవైపు పండగ సమీపిస్తున్న వేళ కొందరి ధ్యాసంతా కోడిపండాలపైనే ఉంది. పందాలకు అనుకలంగా నిర్ణయం ఉంటుందా లేదా అన్నదే ఇప్పుడు చర్చ సాగుతోంది. సంప్రదాయ పందేలకు ప్రభుత్వం అడ్డు చెప్పబోదన్న ఆశతో చాలామంది నిర్వాహకులు ఉన్నారు. ఏటా పశ్చిమ గోదావరి జిల్లాలో 450 బరులు ఏర్పాటవుతాయి. సంక్రాంతి మూడు రోజులూ కోట్ల రూపాయల విలువైన పందేలు కడతారు. అయితే ఈసారి కచ్చితంగా కోడిపందేలు లేనట్టేనని కొందరు అంచనా వేస్తుంటే, పండగ దగ్గర పడేసరికి తమకు వాతావరణం సానుకూలం అవుతుందని మరికొందరు ధీమాతో ఉన్నారు. నిజానికి, ఈసారి పెద్దఎత్తున పందేం ఆడేందుకు నిర్వాహకులు సిద్ధమయ్యారు. పండగకు రెండు నెలల ముందు నుంచే, ఈ జిల్లాలో పెద్ద పెద్ద బరులు ఏర్పాటు చేయడం మొదలయింది. నిర్వాహకులు జాతి పుంజులపై లక్షల రూపాయలు ఖర్చుపెట్టుకొన్నారు. భీమవరం, ఉండి, పాలకొల్లు, ఆకివీడు, కాళ్ల, వీరవాసరం, కొణితివాడ, ఆచంట, పెనుమంట్ర, నర్సాపురం, మొగల్తూరు, యలమంచిలి, కలగంపూడి, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, గణపవరం, ఉంగుటూరు ప్రాంతా ల్లో పందేం కోళ్లకు ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నారు. హైకోర్టు తీర్పు ప్రభావం ఈ ప్రాంతాల్లో కనిపిస్తోంది.



11

## గంగమ్మ ఆలయంలో దొంగల బీభత్సం

**కొల్చారం, జనవరి 14 (వెలుతురు న్యూస్):**
కొల్చారం మండలం అంసాన్పల్లి గ్రామ శివారు ప్రాంతంలో చెరువు కట్టపై ఉన్న ముదిరాజుల ఆధ్వర్యంలోని గంగమ్మ ఆలయంలో దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానిక ముదిరాజుల కథనం ప్రకారం గత శనివారం రాత్రి హుండీ తాళాలు పగలగొట్టి సుమారు 80 వేల రూపాయలు నగదు, వెండి కానుకలను, ఆలయ తాళాలు పగలగొట్టి గంగమ్మ విగ్రహం నుండి రెండు బంగారు ముక్కుపుడకలు వెండి హారాలు వెండి ఉంగరాలు దొంగిలించారు. ముదిరాజ్ యువకుడు రమేష్ మాట్లాడుతూ గతంలో జరిగిన గంగమ్మ జాతర సమయంలో రోగైన హుండీ విరాళాలు అందులోనే ఉండే అని దాని విలువ సుమారు 80 వేల వరకు ఉంటుంది అన్నారు. కాదా స్థానిక ఎస్సై మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

## అయోధ్య రామ మందిర అక్షింతలు వితరణ


**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 14:** సంగారెడ్డి జిల్లా : నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్దా మండలం ఉట్పల్లి గ్రామంలో అక్షింతలు వితరణ అయోధ్య రామమాందిరం నుండి వచ్చిన అక్షంథాలను హనుమాన్ మందిరం నుండి బజానా చేస్కుంటూ ప్రతీ ఇంటింటికి వెళ్లి అక్షింతలు అందించారు ఇ కార్యక్రమం లో పూజారి నాగప్ప, అంజిరెడ్డి, నర్సప్ప, సంగారెడ్డి,



జ్ఞానేశ్వర్,తుకారాం గోవర్ధన్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, భీమన్నా, బస్వరాజ్, నాందేవ్, మారుతి రెడ్డి, రాజురెడ్డి, సుభాష్,శ్రీకాంత్ రెడ్డి,సంజీవ్, గోపాల్, చంద్రకాంత్,మూర్లి,కృష్ణ రెడ్డి, పండరి, లక్సమాన్, సాయిరాం రెడ్డి,గ్రమస్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటికి అక్షంతాలు అందించారు.

## భారత్ జోడు న్యాయ యాత్ర స్టిక్కర్లు ఆవిష్కరించిన ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 14 :**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని వారి స్వగృహంలో వారి వాహనాలకు నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి వాహనానికి స్టిక్కర్ను అతికించడం జరిగింది. ఈ కార్య





క్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ పట్లోల చంద్రశేఖర్ రెడ్డి. నారాయణఖేడ్ మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి. పురంజన్. వెంకట్ రెడ్డి. ఆకాష్ రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 14:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని పద్మశాలి సంఘం బాధ్యుల ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీద నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి నాయకులు ఎమ్మెల్యే సంజీవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డిలను పూలదండ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలీలు క్రమశిక్షణతో పాటు చక్కటి ప్రతిభ కలిగి ఉంటారని, సమాజ శ్రేయస్సు కోసం వారు పాటుపడతారని కొనియాడారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, సంగయ్య, బషెట్టి, నర్సింలు, శ్రీనివాస్, రాఘవులు, అనంతం, పండరి, కేశవులు, అంజయ్య, లక్ష్మి నారాయణ, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గోస్కే శ్రీనివాస్, నాయకులు గుండు శివ కుమార్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌ను తిడితే నీకెందుకు రోషం వస్తుంది పొన్నం...?

- ఎవరి కోసం కరీంనగర్ వదిలి హుస్నాబాద్ పోయావో తెల్వదా?
- నిర్మాణాత్మకంగా మాట్లాడితే మాపై వ్యక్తిగత దూషణలు చేస్తారా?
- నా ఓపికను పరీక్షించొద్దని చెబుతున్నా
- కేటీఆర్ వల్ల బీఆర్ఎస్ నాశనమైతే... పొన్నంతో కాంగ్రెస్ నాశనమయ్యే ప్రమాదం
- మంత్రి పొన్నం వ్యాఖ్యలపై బండి సంజయ్ కౌంటర్
- కొత్తకొండ వీరభద్రస్వామిని దర్శించుకున్న బండి సంజయ్
- ఆలయ అభివృద్ధికి ఎంపీ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటన



**కొత్తకొండ వెలుతురు జనవరి 14:**
తాను కేటీఆర్ ను తిడితే మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎందుకు కోపం వస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. కేటీఆర్ నోట వెలువడే మాటలే పొన్నం ప్రభాకర మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎవరి చెబితే కరీంనగర్ ను వదిలి హుస్నాబాద్ పారిపోయారో అందరికీ తెలుసునని వ్యాఖ్యానించారు. తాను నిర్మాణాత్మకంగా సలహా ఇస్తుంటే వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు. తను ఓపికను పరీక్షించొద్దని హెచ్చరించారు.



ఆదివారం రోజున మధ్యాహ్నం కొత్తకొండ కోరమీసాల వీరభద్రస్వామి ఆలయానికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. పూజారుల వేద మంత్రోచ్చారణలు, ఆశీర్వాదలయాలో ఆలయంలోకి అడుగు పెట్టిన బండి సంజయ్ వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు... ముఖ్యాంశాలు...

800 ఏళ్ల క్రితం ప్రతిష్ఠించిన కొత్తకొండ కోరమీసాల వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది. అత్యంత ప్రసిద్ది చెందిన ఈ దేవాలయానికి చరిత్ర ఉంది. చుట్టు పక్కల ప్రాంతాల నుండి వచ్చి వీరభద్రుడిని దర్శించుకుంటారు. ఈ ఆలయ అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుండి రూ. 5లక్షలిస్తున్న. సరిపోక పోతే మరో రూ.5 లక్షలిస్తా... అయోధ్య రామాలయ అక్షింతలపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై అడిగటిన ప్రశ్నకు స్పందిస్తూ....

అయోధ్య అక్షింతలను రాజకీయం చేయడం తగదు. ఇది మహత్తర కార్యక్రమమో కాదు... మీ కుటుంబ సభ్యలను అడిగితే చెబుతారు.. ఇది బీజేపీ కార్యక్రమం కాదు... రాజకీ యాలకు అతీతంగా జరిగే కార్యక్రమం. ఈ కార్యక్రమానికి రావాలని ఆహ్వానం పంపినా రాని పార్టీ కాంగ్రెస్.

### మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ

పొన్నం నన్ను గెలకొద్దు.. కొత్తగా మంత్రివి అయ్యావు కాబట్టి నాపై చిల్లర మాటలు మాట్లాడినా సంస్కారంగా వ్యవహ రించాను. కానీ మితిమీరి పోతున్నడు.. అసలు ఆయనేంది? కేటీఆర్ ను తిడితే పొన్నంకు ఎందుకు కోపం వస్తుంది? కరీంనగర్ ను వదిలికొత్తకొండ హుస్నాబాద్ కు ఎందుకు పోయిండు? ఎవరు చెబితే పోయిండో తెల్వదా? బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏం మాట్లాడితే ఆయన అదే మాట్లాడు తున్నడు. కేటీఆర్ మాటల వల్ల బీఆర్ఎస్ నాశనమైతే... పొన్నం వల్ల కాంగ్రెస్ నాశనమయ్యే పరిస్థితి. నేను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర జరుగుతోంది.. జాగ్రత్తగా ఉండాలని నేను సలహా ఇస్తే.. అడ్డదిడ్డంగా మాట్లాడితే ఎట్లా? నేను నిర్మాణాత్మకంగా మాట్లాడితే వ్యక్తిగత ఆరోపణలు చేస్తారా? బండి సంజయ్ కొడుకు కొత్త బట్టలు వేసుకుంటున్నాడు కొత్త బండి ఎట్ల కొనుక్కున్నడని దిగజారి మాట్లాడుతున్నరు. కటౌట్లు ఎట్లా కడుతున్నడని అంటున్నరు. ఇదేం పద్దతి? బండి సంజయ్ పిల్లలు బట్టలేసుకోవద్దు, బండి కొనద్దా? నేను ఎంపీని కాదా? కటౌట్లు కట్టుకోవద్దా? ఇంత దుర్మార్గమా?....

వాళ్ల లెక్క నేను వ్యక్తిగత విమర్శలు చేయను. నేను సిద్ధాంతం కోసం, పార్టీ కోసం, ప్రజల కోసం కొట్లాడే వ్యక్తిని. ప్రజా సమస్యలపై కొట్లాడి జైలుకు పోయిన చరిత్ర నాది. అధికారంలో ఉన్నా పోయినా సమాజం గౌరవించేలా ఉండాలే అహంకారంతో మాట్లాడితే సమాజాం అసహ్యించుకుంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని రాష్ట్రాభివృద్ధి కోసం ప్రజల కోసం పనిచేద్దామని నేను చెబుతుంటే అడ్డగోలుగా మాట్లాడతారా?

ఎంపీగా ఎక్కడి నుండి పోటీ చేస్తారనే ప్రశ్నకు....
నేను ఎక్కడ పోటీ చేయాలనేది బీజేపీ అధిష్టానం నిర్ణయం. పార్టీ నిర్ణయమే నాకు శిరోధార్యం. కేంద్రంలో మళ్లీ రాబోయేది బీజేపీ ప్రభుత్వమే. 350 సీట్లకుపైగా బీజేపీ కైవసం చేసుకోబోతోంది. ఎన్డీఏ పక్షాలతో కలిసి 400 వందల సీట్లకుపైగా గెలవబోతోంది. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోదీ ప్రభుత్వమే ఉండాలని ప్రజలంతా కోరుకుంటున్నా. కేంద్రంలో ఏర్పడేది మోదీ ప్రభుత్వమే కాబట్టి ప్రజలంతా బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుకుంటున్నా.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com